RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



28 మే 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:307



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి** భారతదేశ తొలి ప్రధాని, భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్

### తెలంగాణలో భారీ వర్షాలు : వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

హైదరాబాద్ మే 27 : తెలంగాణలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, మెదక్, సంగారెడ్డి, ములుగు, భద్రాద్రి జిల్లాల్లో వర్షం పడే ఛాన్స్ ఉందని.. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.కాగా, రాష్ట్రంలో గత మూడు రోజులుగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వానల కారణంగా పంటలు తడిసి దెబ్బ తినడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని జిల్లాల్లో మంచు ముసురు కురుస్తూ వాతావరణం చల్లగా ఉంది.

## భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తాం : ప్రధాని మోడీ



గాంధీనగర్ మే 27 : భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.“నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహెూద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం” అని ఆయన అన్నారు.“1947లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం” అని మోడీ చెప్పారు.

## విద్యా సంస్థల అనుమతి లేకుండా క్లాసులు ఎగ్గొట్టినా వీసాలు రద్దు చేస్తాం

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం



న్యూ డిల్లి మే 27 :అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థులు, అక్రమ వలసదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలు కారణాలతో విదేశీ విద్యార్థుల వీసాలను ( రద్దు చేస్తూ.. వారిని దేశం నుంచి బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా భారత్ సహా యూఎస్‌లో ఉంటున్న విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కార్ కీలక హెచ్చరికలు జారీ చేసింది.చదువుకోవడానికి అని అమెరికాకు వెళ్లి విద్యా సంస్థల అనుమతి లేకుండా క్లాసులు ఎగ్గొట్టినా వీసాలు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఇండియాలోని అమెరికా రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ‘డ్రాపౌట్ అయినా, క్లాస్‌లకు గైర్హాజరైనా, విద్యాసంస్థకు చెప్పకుండా స్టడీ ప్రోగ్రామ్ నుంచి వెళ్లిపోయినా.. మీ విద్యార్థి వీసా రద్దవుతుంది. భవిష్యత్తులో ఎలాంటి అమెరికా వీసాలకైనా మీరు అర్హతను కోల్పోతారు. సమస్యల బారిన పడకుండా ఉండేందుకు ఈ నిబంధనలను కచ్చితంగా పాటించండి. మీ విద్యార్థి వీసాను కొనసాగించుకోండి’ అని యూఎస్ ఎంబసీ ఆ ప్రకటనలో వెల్లడించింది.ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత ఏదో ఒక వంకతో విదేశీయులను వెనక్కి తిప్పి పంపుతున్నారు అమెరికా అధికారులు. ముందస్తు నోటీసు లేకుండా వీసాలను రద్దు చేస్తూ అంతర్జాతీయ విద్యార్థులపై అమెరికా ప్రభుత్వం తన అణచివేతను తీవ్రతరం చేసింది. పాలస్తీనా అనుకూల నిరసనల నుంచి ట్రాఫిక్ ఉల్లంఘనల వరకూ.. ఇలా ఏదో ఒక కారణంతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ వారిని దేశం నుంచి బహిష్కరిస్తోంది.అమెరికాలో విద్యనభ్యసిస్తున్న 1,000 మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను ప్రభుత్వం ఇప్పటికే రద్దు చేసింది. సోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం మార్చి నుంచి హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్ వంటి ప్రముఖ విద్యాసంస్థలతోపాటు దేశంలోని 160 కాలేజీలు, యూనివర్సిటీలకు చెందిన వెయ్యి మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసాలను అమెరికా అధికారులు రద్దు చేశారు. ఇలా వీసా రద్దైన వారిలో చాలామంది భారతీయులు ఉన్నారు. వీసాల రద్దు లేదా స్టూడెంట్ అండ్ ఎక్స్చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సెవీస్) రికార్డుల నుంచి తొలగింపునకు గురైన అంతర్జాతీయ విద్యార్థులలో దాదాపు 50 శాతం మంది భారతీయులేనని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్(ఏఐఎల్ఏ) వెల్లడించింది.

## త్వరలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక శాఖ - మంత్రి సీతక్క

వార్తా 7 లో

## 43 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొంటున్నాం

### విధ్వంస పాలనతో ఏపిని గత పాలకులు సర్వనాశనం చేశారు

### ప్రశ్నించిన నాయకులను వెంటాడి ప్రాణాలు తీశారు

### ఏపి సిఎం చంద్రబాబు నాయుడు



అమరావతి మే 27 : టిడిపి పార్టీ ఇంతగా కొనసాగిందంటే పసుపు సైనికులే కారణమని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. జనసేన, బిజెపితో పొత్తుపెట్టుకుని ఎన్డీయే ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కడపలో మహానాడు కార్యక్రమంలో సిఎం మాట్లాడుతూ..2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యమని, 93 శాతం సెక్రటేట్ తో అద్భుత విజయం సాధించామని చెప్పారు. పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేశారు. 43 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొంటున్నామని అన్నారు. టిడిపి పని అయిపోయిందని గతంలో కొందరు మాట్లాడారని, టిడిపి పని అయిపోయిందన్న వాళ్ల పనే అయిపోయిందని చంద్రబాబు విమర్శించారు.విధ్వంస పాలనతో ఏపిని గత పాలకులు సర్వనాశనం చేశారని, ప్రశ్నించిన నాయకులను వెంటాడి ప్రాణాలు తీశారని చంద్రబాబు మండిపడ్డారు. తెలుగు నేలపై అన్ని పార్టీల్లోనూ టిడిపి వర్శిటీ నుంచి వచ్చిన నేతలే ఉన్నారని, కార్యకర్తల కష్టానికి గౌరవం, గుర్తింపు ఇచ్చి సంక్షేమం అందిస్తామని హామి ఇచ్చారు. ప్రజల జీవితాలను ఎంతగానో ప్రభావితం చేసిన ఏకైక పార్టీ టిడిపి అని అభివృద్ధి అజెండాగానే పార్టీ ప్రస్థానం సాగుతోందని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే టిడిపిఆవిర్భావానికి ముందు, తర్వాత అనే చూసారని, సంక్షేమం, సంస్కరణలు, అభివృద్ధి ప్రతిదానికి టిడిపినే ట్రెండ్ సెట్టర్ అనితెలియజేశారు. టిడిపికి ఒక బ్రాండ్ ఉందని, నీతి, నిజాయితీ రాజకీయాలు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## గాంధీ భవన్ లో జరిగిన విషయాలు చాలా బాధాకరం

### పెద్ద మనసు చేసి అందరూ తనను, మహిళ కాంగ్రెస్ నాయకులను క్షమించాలి

### గాంధీ భవన్ ప్రెస్ మీట్‌లో సునీత రావ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు..





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**మంగళ వారంనాడు తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీత రావు తనకు వచ్చిన క్రమశిక్షణ నోటీస్ పై గాంధీభవన్లో ప్రెస్ మీట్ లో మాట్లాడడం జరిగింది.

ఏదైతే నోటీస్ వచ్చిందో దానికి జవాబు రిప్లై ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగింది. అందులో రాష్ట్ర ఇంచార్జ గౌరవనీయులు మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని అలాగే ఇటీవల ఢిల్లీకి వెళ్లినప్పుడు జాతీయ అధ్యక్షురాలు అయిన ఆల్కలాంబ ని స్వయంగా కలిసి మాట్లాడటం జరిగింది.

గాంధీ భవన్ లో జరిగిన విషయాలు చాలా బాధాకరం,ఉద్దేశ్య పూర్వకంగా చేసింది కాదు కాబట్టి తను చేసినా, తన మహిళా కాంగ్రెస్ నాయకులు ఎవ్వరు చేసిన బాధ్యత తనదే అని పెద్ద మనసు చేసి అందరూ తనను, మహిళ కాంగ్రెస్ నాయకులను క్షమించవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కాంగ్రెస్ అధిష్టానం ను కోరడం జరిగింది.

అలాగే మన టి.పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాబోయే కాలంలో మహిళా కాంగ్రెస్ కి పెద్ద పీఠ వేస్తానని హామీ ఇవ్వడంతో పాటు ఎస్సీ.ఎస్టీ.బీసీ. మైనారిటీలకు అందరికీ కూడా సమ న్యాయం చేస్తానని చెప్పడం కూడా జరిగింది.నేను పార్టీ మారుతున్నాను అని వచ్చే వార్త పూర్తిగా అవాస్తవం అని ఇట్టి వదంతులన్నీ నమ్మవద్దని అలాగే నేను ఏ పార్టీ మారను అధిష్టానం నిర్ణయం ప్రకారం కట్టుబడి ఉంటానని మీడియా ముఖ్యంగా తెలియజేయడం జరిగింది.

మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు శిక్షణ.

జూన్ 3వ తేది నుంచి ఢిల్లీ లోని పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి మంగళవారం రాష్ట్రం నుంచి 5 గురి జిల్లా అధ్యక్షులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలి.

## దేశవ్యాప్తంగా మళ్లీ కలవరపెడుతోన్న కరోనా వైరస్

### దేశవ్యాప్తంగా 1000 దాటిన కోవిడ్ కేసులు



న్యూఢిల్లీ మే 27 : చైనాలో పుట్టి.. ప్రపంచమంతా వ్యాప్తి చెంది.. లక్షలాది మంది ప్రాణాలు బలిగొన్న కోవిడ్ మరోసారి భారత్‌లో కోరలు చాస్తుంది. దేశవ్యాప్తంగా మళ్లీ కరోనా వైరస్ వ్యాప్తి ప్రజలను కలవరపెడుతోంది. గత వారం రోజుల్లోనే 750 మందికి పైగా ఈ వైరస్ బారిన పడినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీల్లో కొత్త కేసులు పెరిగినట్లు పేర్కొంది. కేరళలో కొత్తగా 335 ఇన్ఫెక్షన్లు నమోదు అయ్యాయదీంతో కేరళలో యాక్టివ్ కేసుల సంఖ్య 430కి చేరింది. మహారాష్ట్రలో 153, ఢిల్లీలో 104 కేసులు నమోదు అయ్యాయి. గుజరాత్‌లో 83, కర్ణాటకలో 47, ఉత్తరప్రదేశ్‌లో 15, పశ్చిమ బెంగాల్‌లో 12 కేసులు ఉన్నాయ. బాధితులు చాలా వరకూ ఇంట్లోనే ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని.. కేసుల పెరుగుదలతో భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర స్పష్టం చేసింది.అధిక కేసుల నేపథ్యంలో కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాపిడ్ రెస్పాన్స్ బృందాలతో సమావేశం నిర్వహించి వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలప చర్చింది. వ్యాధి తీవ్రత లేకున్నా అందరూ

# ప్రజాబలం

## 28 మే 2025 బుధవారం

# సింగరేణి జాగృతి ఆవిర్భావం

## ప్రమాదంలో న్యాయవ్యవస్థ

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చాలా బలహీనపడింది. ప్రజల ప్రాతినిధ్యం అంతకంతకూ నామమాత్రంగా మారిపోయింది. అధ్యక్ష తరహా పాలనను బీజేపీ కోరుతున్నదంటే అది నియంతృత్వం నెలకొల్పటానికే. దాని రాజకీయ దృక్పథం సమానత్వానికి, సమాన అవకాశాలకు, సామాజిక న్యాయానికి వ్యతిరేకం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని గత పదకొండేండ్లుగా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తున్నది. అందులో భాగమే ఇటీవల కాలంలో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థపై మోడీ- ఆయన పరివారం దాడి. తమిళనాడు శాసనసభ ఆమోదం పొందిన పది బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవటం సరికాదని, మూడునెల్లలోపు ఏ విషయమైనా తేల్చిచెప్పాలని ఏప్రిల్ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది, ఆ బిల్లులను ఆమో దించింది. 415 పేజీల తీర్పులో సమైక్య స్వభావం గల రాజ్యాంగ వ్యవస్థలో రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్లు గరిష్టంగా మూడు నెలల్లోపు ఆమోదించ టమో లేదా తిప్పి పంపిచడమో చేయాలని, అయితే వెనక్కి పంపితే తగిన కారణాలు కూడా చెప్పాలని పేర్కొంది. అంతే కాక గవర్నర్ల వ్యవహార శైలిపై రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించ వచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. వాస్తవానికి దేశ సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగం సమైక్య స్వభావాన్ని , రాష్ట్రాల హక్కులను పరిరక్షిస్తూ తీర్పు ఇచ్చింది. గవర్నర్ చేసిన తప్పులను సరిచేసింది. గవర్నర్లు రాజ్యాంగ సహకార సమైక్య వ్యవస్థను పరిరక్షిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేయాలి అలాకాకుండా మొదటి నుండి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మగా మారి రాష్ట్రాల్లో వేరే ప్రభుత్వాలు ఉన్నప్పుడు కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా, రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయకుండా అడుగడుగునా అడ్డుకోవడం చేస్తున్నారు.1967 తర్వాత అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు అధికారంలోకి రావడంతో కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, వనరుల మధ్య తరచూ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా 1983 తర్వాత అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడడంతో వివాదాలు మరింత ముదిరాయి. దీంతో కేంద్ర రాష్ట్ర సంబంధాలు పరిశీలించి, మంచి సలహాలు, సమ న్వయం కోసం 1970లో తమిళనాడు ప్రభుత్వం రాజమన్నార్ కమిషన్ వేసింది.1973లో పంజాబ్‌లో అకాలీదళ్ ప్రభుత్వం 1973లో ఆనందపుర సాహెబ్ తీర్మానం చేసింది. ఇందిరాగాంధీ 1983లో సర్కారియా కమిషన్, తర్వాత వాజ్‌పేయి పూంచ్ కమిషన్లు వేశారు. ఈ కమిషన్లు కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, ఆదాయ వనరుల పంపిణీపై మంచి సలహాలు, సూచనలిచ్చాయి. కానీ ఇవన్నీ బుట్ట దాఖలయ్యాయి. రాష్ట్రాల్లో గవర్నర్ల మితిమీరిన జోక్యం ఎక్కువైంది. రాష్ట్రపతి పాలన విధించే నిబంధన 356 దుర్వి ని యోగమైంది. ఉమ్మడి ఏపీలో అప్పటి గవర్నర్ రామ్‌లాల్ ప్రజాస్వామికంగా ఎన్నికైన ఎన్టీ రామారావు ప్రభుత్వాన్ని రద్దుచేసి, నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియ మించారు. అలాగే 1994లో కర్నాటకలో బొమ్మరు ప్రభు త్వాన్ని గవర్నర్ సిఫార్సులతో రాష్ట్రపతి పాలన విధించారు.ఈ పరిణామాలను న్యాయస్థానాలు ఆక్షేపించాయి. గవర్నర్లు రాజ్యాంగబద్ధ అధికారాలను అపహస్యం చేయరాదని ,రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలు కాపా డాలని హితవు పలికాయి.ఇక ప్రస్తుత విషయానికొస్తే తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి బిల్లులు అట్టిపెట్టుకోవడంపై కోర్టు తీర్పు వెలువడగానే ఉప రాష్ట్రపతి ధన్కర్ "న్యాయవ్యవస్థ కంటే చట్టసభలే ఎక్కువ అని, రాష్ట్రపతి నిర్ణయాలను కోర్టులు అక్షేపించటం సరికాదని" సుప్రీం కోర్టు తీర్పుపై ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మునిబంధన 142 ప్రకారం పద్నాలుగు అంశాలతో సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. ఇదంతా కేంద్రంలోని బీజేపీ సర్కార్ కనుసన్నల్లోనే జరిగిందనేది వాస్తవం! మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్య మూలస్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, చివరకు న్యాయ వ్యవస్థను కూడా తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకే సవాల్ విసరటం, సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయాలను ప్రశ్నించడం ముమ్మాటికి సరైనది కాదు. రాష్ట్రపతి ప్రశ్నలపై పరోక్షంగనైనా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవారు స్పందించారు. "మన ప్రజాస్వామ్య దేశంలో ఏ వ్యవస్థ గొప్పది కాదని%ొ% భారత రాజ్యాంగం మాత్రమే సర్వోన్నతమైనదని, ప్రజాస్వామ్యంలో కీలక స్తంభాలైన శాసన, కార్యనిర్వాహక ,న్యాయ వ్యవస్థలు మూడు సమానమే"నని అన్నారు. ఈమూడు పరస్పరం గౌరవించు కోవాలని స్పష్టం చేశారు. చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని అయితే అవి రాజ్యాంగ పరిధిలో ఉండాలని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని, రాజ్యాంగమే అత్యున్నతమైనదని తేల్చిచెప్పారు. ఈ విషయం 1973లో కేశవనంద భారతి కేసులో పదమూడు మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం కూడా ఇదే స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కూడా పలు వేది కలపై ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ న్యాయమూర్తుల మాటలు ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం సడలకుండా చేశాయనడంలో సందేహం లేదు.

ఇక రాష్ట్రపతి లేవనెత్తిన ప్రశ్నలకు న్యాయమూర్తులు తీర్పులోనే సమాధానమిచ్చారు. 2016లో రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై మూడు నెలల కాల పరిమితి విధిస్తూ హెూం వ్యవ హారాల శాఖ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ( మెమోరాండం) అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి మూడు నెలల్లోగా ఆమోదించాలనే గడువు ప్రకారం తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ తీర్పు భారత రాజ్యాంగాన్ని, సమైక్య స్ఫూర్తిని , రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాపాడిందని, ఇది ఎంతో ఆదర్శవంతమైన తీర్పు అని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ తిరుపతిలో ఇటీవల పాల్గొన్న ఓ కార్యక్రమంలో ప్రశంసించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాదని న్యాయవ్యవస్థ పైనే రాష్ట్రపతి ప్రశ్నలు సంధిస్తున్న పరిస్థితులు నేడు దేశంలో ఉన్నాయని ఆయన బాధపడ్డారు. రూపంలో ఆది నుండి భారతదేశం ప్రజాస్వామికం కానీ, సారంలో నియంతృత్వంగా ఉంది. మరి ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి రాజ్యాంగంపైనే దాడి మొదలు పట్టింది. ఈ పార్టీ మాతృ సంస్థ ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని అంగీకరించదు. సనాతన ధర్మం, మనస్మృతి వీరికి శిరోధార్యం. రాజ్యాంగ ఆశయాలు, విలు వలకు కాషాయ నేతలు కట్టుబడరు. మన రాజ్యాంగ ఆశయాలు, విలువలు ప్రజలకు అందకపోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు."1950 జనవరి 26 మనం వైరుధ్యాల్లోకి ప్రవేశిస్తున్నాం.రాజకీయాల్లో సమానత్వం కానీ సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానత్వం ఉన్నాయి. ఈ వైరుధ్యాన్ని మనం పరిష్కరించకపోతే అసమానత్వంతో బాధ పడుతున్న ప్రజలు ఈవ్యవస్థలను బద్దలు కొడతారు" అని అన్నారు. ఏమైనా బలమైన సామాజిక ఉద్యమాల ద్వారానే రాజ్యాంగ ఆశయాలు, విలువలు, హక్కులు రక్షించబడతాయి.

---

**కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ**
**టీబీజీకేఎస్ తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తాం**
**యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం**
**సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించిన ఎమ్మెల్సీ కవిత**
**సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం**
**కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణిని అంతం చేయాలని చూస్తోంది**
**కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన విద్య, వైద్యం అందజేయాలి**
**సింగరేణి డీఎంఎఫ్ టీ నిధులను ప్రభుత్వం కొడంగల్, మధిర నియోజకరవర్గాలకు తరలించింది**
**-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ : సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సింగరేణి జాగృతి ఆవిర్భావ సమావేశంలో ఆమె మాట్లాడారు. సింగరేణిలోని 11 ఏరియాల కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీబీజీకేఎస్ తో సమన్వయం చేసుకుంటూ సింగరేణి జాగృతి పని చేస్తుందన్నారు. సింగరేణి కార్మికులు విద్య, వైద్యం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణి సంస్థనే అంతం చేయాలని కుట్రలు పన్నుతోందని వాటిని అడ్డుకుంటామన్నారు. సంస్థలో 40 వేల మందికిపైగా కార్మికులు పని చేస్తుంటే వారిలో సగానికిపైగా యువకులే ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా 11 ఏరియాలకు సింగరేణి జాగృతి కో ఆర్డినేటర్లను నియమిస్తున్నామని కవిత ప్రకటించారు. సింగరేణి స్కూళ్లను పునరుద్దరించి సీబీఎస్ఈ సిలబస్ లో విద్యాబోధన చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ హాస్పిటళ్లలో ఉచిత వైద్యం అందజేయాలన్నారు. కార్మిక కాలనీల్లో మెరుగైన వసతులు కల్పించాలని, తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1970లో నిర్మించిన క్వార్టర్స్ కూలిపోయే దశలో ఉన్నాయని, అన్ని రీజియన్లలో కార్మికుల కోసం కొత్త క్వార్టర్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్టుల్లో ఎస్ డీ ఎల్ వెహికిల్స్ ను సింగరేణి కార్మికులతోనే నడిపించాల్సి ఉండగా ఆ మిషన్లను ప్రైవేటు వాళ్ల తో నడిపిస్తున్నారని, ఇది ఓపెన్ కాస్టుల నుంచి కార్మికులను తొలగించే కుట్ర అన్నారు. వెంటనే ప్రైవేట్ వ్యక్తులతో పని చేయించడం ఆపివేయాలన్నారు. సింగరేణి సంస్థ ద్వారా సమకూరుతున్న డీఎంఎఫ్ టీ నిధులను కార్మికులకు మెరుగైన వసతులు కల్పించడానికి వినియోగించుకుండా సీఎం, డిప్యూటీ సీఎంల నియోజకవర్గాలు కొడంగల్, మధిరకు తరలించుకుపోతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ గారి నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. జైపూర్ పవర్ ప్లాంట్ సెకండ్ ఫేజ్ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.5 వేల కోట్లతో ప్రతిపాదిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాదిలోపే రూ.9 వేల కోట్లకు పెంచిందని అంటే సంస్థను తమ అవినీతితో ఈ ప్రభుత్వం ఏ స్థాయిలో దెబ్బతీయాలని చూస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఎక్స్ ప్లోజివ్స్ టెండర్లలోనూ భారీ అక్రమాలకు పాల్పడ్డారని, ఏకంగా టెండర్ ను మూడు రెట్లు పెంచారని తెలిపారు. 130 ఏళ్ల సింగరేణి చరిత్రలోనే ఇంతటి అవినీతిని ఎప్పుడూ చూడలేదన్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని సంస్థను ముంచేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకొని తీరుతామన్నారు.


సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతామన్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగ నియామకాలు జీఎం స్థాయిలో చేస్తారని.. సీఎం తన పబ్లిసిటీ స్టంట్ కోసం ఉద్యోగులను ఇబ్బంది పెడుతూ హైదరాబాద్ కు పిలిపించి అపాయింట్ మెంట్లు ఇస్తున్నారని మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికి ఉద్యోగ అవకాశం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి తరుపున సింగరేణి జాగృతి ఉద్యమిస్తుందన్నారు. రాజకీయ పార్టీలకు సింగరేణి అంటే తమ ప్రయోజనాలు మాత్రమేనని.. కార్మికులకు ఆ సంస్థే జీవితమని అన్నారు. వారందరి తరుపున తాము పని చేస్తామన్నారు. కార్మికుల కోసం తాను స్వయంగా బొగ్గు గనులు, ఓపెన్ కాస్టుల వరకు వచ్చి కూర్చొంటానని హామీ ఇచ్చారు. ఓపెన్ కాస్టుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. సింగరేణి జాగృతికి అనుబంధంగా మహిళల విభాగం కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

జాగృతి ఏరియా కో ఆర్డినేటర్ల నియామకం

1) బెల్లంపల్లి కిరణ్ ఓరం
2) శ్రీరాంపూర్ కుర్మ వికాస్
3) మందమర్రి ఎస్. భువన్
4) రామగుండం1 బొగ్గుల సాయికృష్ణ
5) రామగుండం 2 కె. రత్నాకర్ రెడ్డి
6) రామగుండం 3 దాసరి మల్లేశ్
7) భూపాలపల్లి నరేశ్ నేత
8) మణుగూరు అజ్మీరా అశోక్ కుమార్
9) కొత్తగూడెం వన్నంరెడ్డి వీర నాగేంద్ర సాగర్
10) కార్పొరేట్ వసికర్ల కిరణ్ కుమార్
11) ఎస్ టీపీపీ పవర్ ప్లాంట్ కె. రామ్మోహన్ చారి

---

# ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొండాపూర్( శిల్ప లేఔట్ ఫేజ్ 2) ఫ్లైఓవర్ త్వరలో ప్రారంభం: ట్రాఫిక్ కష్టాలకు చెల్లు!



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, మే 27: ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొండాపూర్ ఫ్లైఓవర్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొండాపూర్‌కు వెళ్లే అత్యాధునిక మల్టీ-లెవెల్ ఫ్లైఓవర్ నిర్మాణం దాదాపు పూర్తయింది. ఈ ఫ్లై ఓవర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ మొదటి వారంలో ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుంది, ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది.

ప్రాజెక్టు వివరాలు:

ఈ ఫ్లైఓవర్‌ను రూ.178 కోట్ల వ్యయంతో స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద నిర్మించారు. 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్లతో ఇది అందుబాటులోకి రానుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఇప్పటికే ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన మూడవ స్థాయి నిర్మాణం. కింద గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్, దానిపై శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉండగా, ఇప్పుడు దానికి పైన ఫేజ్ 2 ఫ్లైఓవర్ నిర్మించారు.

ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి

గచ్చిబౌలి జంక్షన్ వద్ద తీవ్రమైన ట్రాఫిక్ సమస్యను ఈ ఫ్లైఓవర్ చాలా వరకు తగ్గిస్తుంది.

మెరుగైన కనెక్టివిటీ: ూ== నుండి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది.ప్రయాణ సమయం ఆదాతో పాటు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా వేగంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.

కొండాపూర్ ప్రాంతం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అక్కడి నుండి కొండాపూర్ ప్రాంతాలకు వెళ్ళేందుకు గచ్చిబౌకోవద్ద ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లి వెసులుబాటు కలదు.

జీహెచ్ఎంసీ అధికారులు ఈ ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేశారు. గతంలో కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయినప్పటికీ, పనులు ప్రస్తుతం తుది దశలో ఉన్నాయి. ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేసి, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఫ్లైఓవర్ ప్రారంభం హైదరాబాద్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన అడుగు అవుతుంది. ఈ ఫ్లై ఓవర్ ను పూర్తి చేయడానికి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పలు సార్లు పర్యటన చేసి వేగవంతంగా పూర్తి చేయుటకు ప్రాజెక్టు ఇంజనీర్లను ఆదేశించారు.ఎస్.ఆర్.డి.పి ద్వారా హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేసిన నేపథ్యంలోఈ ప్రాజెక్టు ద్వారా 23వ ఫ్లై ఓవర్ అందుబాటులోకి రానున్నది. ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టినా ఫ్లై ఓవర్ లు నగరంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా నేరుగా నిర్దేశించిన సమయంలో గమ్య స్థానానికి చేరుకోవచ్చు. సి.ఆర్.ఎం.పి ద్వారా, ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన పనులు పూర్తి కావడంతో గతంలో కంటే ఎక్కువ వేగంగా వెళ్లేందుకు స్పీడ్ పెంచడం జరిగింది.ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన మొత్తం 42 పనులలో ఈ ఫ్లై ఓవర్ తో 37 పనులు పూర్తి అయ్యాయి. ఫలక్నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జి ,శాస్త్రి పురం ఆర్.ఒ బి పనులు రైల్వే పోర్షన్ రెండు మూడునెలలు లో పూర్తి చేయాలని టార్గెట్ నిర్ణయించి కమిషనర్ ఆర్.వి కర్ణన్ రైల్వే అధికారులను కోరారు. వారికి జులై నెల చివరి వరకు ఫలక్ నూమా ఆర్.ఓ.బి, ఆగస్టు నెల చివరి వరకు శాస్త్రిపురం ఆర్.ఓ.బి పనులను పూర్తిచేయాలని కమీషనర్ టార్గెట్ పెట్టారు. ఈ రెండు ఆర్.ఓ.బి లు పూర్తయితే ఎస్.ఆర్.డి.పి పనులు 39 పనులు పుటవుతాయి.. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనదారులు వెళ్లవచ్చు.

హెచ్ సిటీ

అది అలా ఉండగా ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రావడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు మౌలిక సదుపాయాలకు పెద్ద పీఠ వేశారు. గతంలో జీహెచ్ఎంసి కి ఇచ్చిన హామీ మేరకు నగర అభివృద్ధికి నిధులను మంజూరు చేసి జిహెచ్ఎంసి కి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో నగర అభివృద్ధికి హెచ్ సిటీ ద్వారా రూ. 7032 కోట్ల వ్యయంతో 58 పనులు చేపట్టనున్నారు. అందులో 28 ఫ్లైఓవర్లు, 13 అండర్ పాస్ లు, ఆర్.ఓ.బి లు 4, రైల్వే అండర్ బ్రిడ్జి 03, రోడ్డు వెడల్పు 10 పనులను చేపట్టేందుకు ప్రతిపాదించారు. ఈ పనులను టెండర్ దశ పూర్తిచేసి అగ్రిమెంట్ దశలో కలవు. ఈ పనులను కొన్ని జూన్ మాసంలో ప్రారంభమయ్యే అవకాశం కలదు.

# భారత జలాంతర్గాముల అసమాన సేవలు

భారతీయ నౌకా దళం భారత సాయుధ బలగాలలో ఒక శాఖ. దేశ రాష్ట్రపతి దీనికి అధిపతిగా వ్యవహరిస్తారు. 5000 మంది నౌకా వైమానిక దళ సభ్యులు, 2000 మంది నౌకా దళ కమెండోలతో సహా యుద్ధ సన్నద్ధంగా ఉండే 55,000 మంది సభ్యులు గలిగి ప్రపంచంలో 5వ పెద్ద నౌకాదళంగా వుంది. భారత నౌకా దళం 155 నౌకల్ని కలిగి ఉంది. ఆసియాలో జెట్ యుద్ధ విమానాల్ని కలిగి ఉన్న విమాన వాహక నౌకని, నడిపే ఏకైక నావికా దళం. ఐ.ఎన్.ఎస్. షంకుల్ అనేది భారత నౌకా దళానికి చెందిన డీజిల్-ఎలక్ట్రిక్ జలాంతర్గామి. ఇది భారత దేశంలో నిర్మించిన రెండవ జలాంతర్గామి. మజగావ్ డాక్ లిమిటెడ్ ద్వారా నిర్మించబడింది.1992 మార్చి 21 ప్రారంభించ బడి, 1994 మే 28న సేవలో ప్రవేశం పొందింది. ప్రస్తుతం భారత నావికా దళంలో చురుకుగా సేవలో ఉంది. జలాంతర్గాములు... ఐ.ఎన్.ఎస్. శిశుమార్, ఐ.ఎన్.ఎస్. షంకుష్, ఐ.ఎన్.ఎస్. షల్కి కూడా ఈ తరగతికి చెందినవే. ఐ.ఎన్.ఎస్. షంకుల్, ఇతర శిశుమార్-తరగతి జలాంతర్గాములతో పాటు, భారత నావికాదళం యొక్క సముద్ర భద్రత మరియు వ్యూహాత్మక ప్రయోజనాలలో కీలక పాత్ర పోషిస్తుంది. భారత రక్షణ వ్యవస్థలో భాగమయిన భారత నావికా దళం (ఇండియన్ నేవీ) కేవలం దేశరక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఇండియన్ నేవీలో 16 సబ్‌మెరైన్‌లు (జలాంతర్గాములు) ఉన్నాయి. ఇందులో ఎక్కువ రష్యా, జర్మనీలనుండి కొనుగోలు చేసినవి. ఇందులో ప్రధాన మయినవి సింధుఘోష్ తరగతికి చెందినవి. ఈ తరగతిలో మొత్తం 10 సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. వీటి బరువు 3,000 టన్నులు. ప్రతి సబ్‌మెరైన్‌లో 220 కిమీ దూరంలోపు ఉన్న నౌకల పైన ప్రయోగించ గలిగే మిస్సైళ్ళు ఉన్నాయి. ఈ సబ్‌మెరైన్‌లు సముద్రంలో 300 మీటర్ల లోతువరకు వెళ్లగలిగి, 18 నాట్ల వేగంతో 45 రోజుల పాటు సముద్ర ఉపరితలాన్ని చేరుకోకుండా ప్రయాణించ గలవు. 1985 నుండి అణు సబ్‌మెరైన్‌లను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవీ కృషి చేస్తున్నది. 2010 నాటికి 6,000 టన్నులు బరువు కలిగి, పూర్తి అణు సామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్‌ను, 2010-2025 నాటికి ఇలాంటివి మరో నాలుగు నిర్మించడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది. భారత నౌకాదళం లోని అన్ని యుద్ధ నౌకలకు ముందు 'ఇండియన్ నేవల్ షిప్' (ఐ.ఎన్.ఎస్), జలాంతర్గాములకు ముందు 'ఇండియన్ నేవల్ సబ్ మెరైన్ (ఐ.ఎన్.ఎస్.) ' అని చేరుస్తారు. నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. జలాంతర్గాములు అనేక రకాలైన మిషన్లను చేపట్ట గలవు. యాంటీ-సర్ఫేస్ వార్‌ఫేర్, యాంటీ- సబ్‌మెరైన్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్ సేకరణ, మైన్ లేయింగ్, తీర ప్రాంతాల్లో నిఘా తదితర మిషన్లు చేపట్టవచ్చు. భారత నౌకాదళంలో చేరిన కొన్ని జలాంతర్గాములు - వాటి తేదీల వివరాలు ఇలా ఉన్నాయి...ఐ.ఎన్.ఎస్.సింధుధ్వజ్... 12 జనవరి,1987, ఐ.ఎన్.ఎస్. షల్కి ...07 ఫిబ్రవరి 1992, ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986, ఐ.ఎన్.ఎస్. షంకుల్ ....28 మే 1994, ఐ.ఎన్.ఎస్.సింధు వీర్...11 జూన్ 1988, ఐ.ఎన్.ఎస్. సింధుశస్త్ర...19 జూలై 2000, ఐ.ఎన్.ఎస్. వగ్లి ....10 ఆగష్టు 1974, ఐ.ఎన్.ఎస్. వేల ....31 ఆగష్టు 1973, ఐ.ఎన్.ఎస్. శాతవాహన... 21 డిసెంబర్1974, ఐ.ఎన్.ఎస్. షిషుమార్...22 సెప్టెంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధురాజ్ ...20 అక్టోబరు 1987, ఐ.ఎన్.ఎస్. సింధురత్న...19 నవంబరు 1988, ఐ.ఎన్.ఎస్. షంకుష్ ...20 నవంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధుకీర్తి ...09 డిసెంబరు1989, ఐ.ఎన్.ఎస్. సింధు విజయ్...17డిసెంబర్1990, ఐ.ఎన్.ఎస్.సింధు కేసరి... 19డిసెంబర్1988, ఐ.ఎన్.ఎస్.సింధు రక్షక్ ...24 డిసెంబర్1997, ఐ.ఎన్.ఎస్ విరాట్...27 సంవత్సరాల సేవ తరువాత 2016 లో ఈ నౌకను నౌకాదళం నుండి విరమింప జేసారు. 2013 లో ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య కమిషను కాకముందు, విరాట్‌యే భారత నౌకాదళపు ఫ్లాగ్‌షిప్ నౌక. పని విరమించే ముందు వరకూ ఇది ప్రపంచంలోనే అత్యంత పాత విమాన వాహక నౌక. 1959 లో బ్రిటిషు నౌకాదళంలో హెచ్ ఎం ఎస్ హెర్మెస్‌గా చేరిన ఈ నౌకను 1987లో భారత్ కొని, 1987 మే 12 న ఐ ఎన్ ఎస్ విరాట్‌గా పేరు పెట్టింది. ఐ.ఎన్.ఎస్వి విక్రమాదిత్య...విక్రమాదిత్య భారత్ రష్యా నుండి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక. కీయెవ్ తరగతికి చెందిన అడ్మిరల్ గోర్ష్‌కోవ్ విమాన వాహక నౌకను విక్రమాదిత్యగా పునర్నిర్మించారు. ఇది 2013 లో భారతీయ నౌకాదళం లోకి ప్రవేశించింది. ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ (2013)...భారత్‌లో నిర్మించిన మొదటి విమాన వాహక నౌక. 2013 లో దీన్ని నిర్మించారు. ఇది తేలిక పాటి విమాన వాహక నౌక. ఐ.ఎన్.ఎస్ చక్ర...అణు జలాంతర్గామి...ఐఎన్ఎస్ అరిహంత్ ...నూక్లియర్ సబ్‌మెరైన్. నూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించే సబ్‌మెరైన్ల కోసం ఇక్కడ సముద్ర గర్భంలో అధునాతన బెర్తులు రూపుదిద్దు కుంటున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా స్వదేశీ పరిజ్ఞానంతో తొలి నూక్లియర్ సబ్‌మెరైన్ అరిహంత్ నిర్మాణం జరిగింది. సముద్రంపైన, భూమిపైన యుద్ధం చేయగల ఐఎన్ఎస్ జలాశ్వతో పాటు అణు ఇంధనంతో పనిచేసే సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ చక్ర ఇక్కడి నుంచే సేవలు అందిస్తోంది. చైనా వద్ద 56 సబ్‌మెరైన్లు ఉండగా మన దగ్గర 14 మాత్రమే వున్నాయి. చైనా ఇప్పటికే ఐదు న్యూక్లియర్ సబ్‌మెరైన్లను సమకూర్చు కోగా మనం తొలి న్యూక్లియర్ జలాంతర్గామి (అరిహంత్) నిర్మాణంలో ఉన్నాయి. ఫ్రెంచ్ నావికాదళ రక్షణ, ఇంధన సంస్థ డీసీఎన్ఎస్ రూపొందించిన జలంతార్గములను భారత నేవీ ఫోర్స్ ప్రాజెక్ట్ 75లో భాగంగా ముంబైలోని మజగాన్ డాక్ లిమిటెడ్ (ఎండీఎల్) నిర్మిస్తోంది. ఆరు స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాము ల్లోని మొదటిదైన ఐఎన్ఎస్ కల్వరిని 2017 డిసెంబర్‌లో భారత నావికాదళం లోకి ప్రవేశ పెట్టారు. ఇది డీజిల్ ఎలక్ట్రిక్ అటాక్ జలాంతర్గామి. 2017లో ప్రవేశపెట్టిన ఐఎన్ఎస్ ఖండేరి రెండవది కాగా.. మూడోది ఐఎన్ఎస్ కరంజ్ 2018 నేవీ దళంలో చేరింది. ఇక, నాల్గోది ఐఎన్ఎస్ వెలా 2019 నుంచి సేవలందిస్తుంది. శత్రు దేశాల క్షిపణులు, జలాంతర్గాముల కళ్లుగప్పే స్టెల్త్ సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఐదో స్కార్పీన్ తరగతి జలాంతర్గామి ఇటీవలే మజగావ్ డాక్ వద్ద అరేబియా సముద్ర జలాల్లో జల ప్రవేశం చేసింది. ప్రస్తుతం సబ్‌మెరైన్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చర్యలు జరుగు తున్నాయి. ఇందులో భాగంగా రాబోవు 30 సంవత్సరాలలో 24 సబ్‌మెరైన్‌లు నేవీ అమ్ముల పొదిలో చేరబోతున్నాయి. ప్రస్తుత మార్పులను బట్టి హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అన్ని దేశలలో భారత నావికా దళం అత్యంత బలమయినదిగా తయారవుతున్నదని చెప్పవచ్చు.

## తెలుగు ప్రజలకు వరం సురవరం

అవి తెలుగు భాషను గుర్తించని, స్థానిక ప్రాంతీయ భాషకు విలువలేని, తెలుగు భాషలో చదువు కోవడానికి కూడా సౌకర్యాలు అంతగా లేని రోజులు. నిజాం పాలకుల నిరంకుశ పాలనలో సామాజిక చైతన్యం దాదాపు శూన్య స్థితిలో స్తబ్ధంగా ఉన్న సమయం. తెలంగాణ ప్రాంతంలో అధికార భాష ఉర్దూ మాధ్యమంలో చదువులు సాగడం, ఉర్దూ లోనే ప్రభుత్వ, వ్యావహారిక కార్యక్రమాలు కొనసాగడం, చదువుకున్న వారు ఉర్దూ చదవటం ఒక హోదా చిహ్నంగా ప్రజలు భావించే కాలం. అప్పుడు రాజభాషగా, పాలనా భాషగా, వ్యవహారభాషగా ఉర్దూ ఉండగా, ఉర్దూ భాషలోనే మీజాన్, జామీన్, రయ్యత్ పత్రికలు వచ్చేవి. అప్పటికి రెండు తెలుగు వార పత్రికలు మాత్రమే 'నీలగిరి' నల్లగొండ జిల్లా నుండి, 'తెలుగు' వరంగల్ జిల్లా నుంచి వెలువడు తుండేవి. అలాంటి నిజాం రాజ్యంలో, ప్రతికూల వాతా వరణంలో తెలుగు పత్రికని స్థాపించడమే ఓ సాహసం. ఉర్దూ, సంస్కృతం, మరాఠీ భాషలు రాజ్యమేలుతున్న నిజాం రాజ్యంలో తెలుగు సాహిత్యం నిలదొక్కు కునేందుకు 'గోలకొండ పత్రిక' బీజం వేసింది. హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజల విజ్ఞానానికి తెలుగులో పత్రికను ప్రారంభించాలని నిశ్చయించారు. అంధకార బంధుర మైన నాటి పరిస్థితులలో గోలకొండ పత్రిక అనే చిరుదివ్వెను వెలిగించి తన బహుముఖ ప్రజ్ఞతో సంస్థలను, ఉద్యమాలను నిర్మించి, ప్రజల చైతన్యాన్ని తట్టిలేపే బృహత్తర కార్యక్రమం ప్రారంభించారు సురవరం ప్రతాపరెడ్డి. మాతృ భాషలో చదువుకొనే అవకాశాలు లేక అంతా ఉర్దూమయమై, నిజాం నిరంకుశ పరిపాలనలో, నిద్రాణ స్థితిలో ఉన్న తెలంగాణను జాగృతం చేయాలన్న సురవరం దీక్ష ఫలితమే...1926 మే 19న గోలకొండ పత్రిక ప్రారంభ నేపథ్యం. ఆ పత్రిక వారానికి రెండు మార్లు వెలువడు తుండేది. పత్రిక నిర్వహణలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. జాతీయ భావాలను ధైర్యంగా ప్రచారం చేశారు. 1947 లో అది దినపత్రికగా మారింది. నిజాంను తన పత్రికలలో ఏకిపారేస్తూ దూకుడుగా వ్యవహరించేవారు సురవరం. ఒక దశలో నిజాం రాజు గోలకొండ సంపాదకీయాలకు భయపడ్డారంటే... ఆయన కలం నిజాం ను ఎంత కలవర పరిచిందో అర్థం చేసుకోవచ్చు. పత్రిక ఆదర్శాలను గురించి వివరిస్తూ ప్రతాపరెడ్డి ఒక సంపాదకీయంలో... "మేము మా పత్రిక స్థాపన కాలం నుండియు రెండంశములు దృష్టి పథమందుంచు కొని దేశీయులకు సేవ చేయు చున్నాము. మొదటిది ఆంధ్రాభాషా సేవ, రెండవది జాతి, మత, కుల వివక్షత లేక ఆంధ్రులలో సర్వశాఖల వారి యొక్క సత్వరాభి వృద్ధికై పాటుపడుట". ఈ ఆశయాన్ని నెరవేర్చేందుకే ప్రతాపరెడ్డి క్షణం విశ్రాంతి లేకుండా ఎనలేని కృషి చేశారు. గోలకొండ పత్రికకి సురవరమే సర్వస్వంగా ఉండేవారు. సంపాదకుడి దగ్గర నుంచి ప్రూఫ్ రీడరు వరకూ అన్ని బాధ్యతలూ నెత్తిన వేసుకుని పత్రికను నడిపించే వారు. గోలకొండ ప్రతాపరెడ్డి ప్రతిభకు అద్దం పట్టింది. తెలంగాణ ప్రజానీకాన్ని జాగృత పరచటంలో అద్భుత పాత్రను నిర్వహించింది. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి పత్రికా సంపాదకుడిగా,రచయితగా సేవలు అందించారు. ఆయన రాసిన వ్యాసాలూ, పద్యాలూ, విమర్శలూ, సంపాదకీయాలూ 1000కి మించి ఉంటాయి. ఇతర పత్రికల్లో 100కు పైగా వ్యాసాలు రాసి ఉంటారు. కథానికలూ, కవితలూ రాశారు. పత్రికలో కొన్ని శీర్షికలని స్వయంగా నిర్వహించారు. చిత్రగుప్త, భావకవి, రామ్మూర్తి, యుగపతి సింహ, సంగ్రామసింహ మొదలైన ఎన్నో మారుపేర్లతో ఆయన అసంఖ్యాక రచనలు చేశారు. 1896 మే 28 తేదీన జన్మించిన సురవరం కర్నూలులో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. వెల్లాల శంకరశాస్త్రి వద్ద సంస్కృత కావ్యాలు, వ్యాకరణం చదువు కొన్నారు. నిజాం కాలేజీలో ఎఫ్.ఎ. మద్రాసు ప్రెసిడెన్సి కాలేజిలో బి.ఏ. చదివిన తర్వాత బి.ఎల్. చదివి న్యాయవాద వృత్తిని చేపట్టారు. కాని ఎంతో కాలం ఆ వృత్తిలో ఉండలేక పోయారు. గాంధీజీ నాయకత్వంలో సాగుతున్న స్వాతంత్ర్య పోరాటం ఆయనను ఆకర్షించింది. తెలంగాణ ప్రజల దైన్యం, దారిద్ర్యం, ప్రాథమిక హక్కులను కూడా నోచుకోని దుస్థితి చూచి చలించి పోయారు. భావుకుడైన రచయితగా, సురవరం కథలు నిజాం కాలం నాటి ప్రజల జీవితాన్ని ఉన్నదున్నట్లుగా చిత్రించినవి. 1924లో హైదరాబాద్ లోని రెడ్డి హాస్టల్ కార్యదర్శిగా నియమితులై, ప్రతాపరెడ్డి హాస్టల్ విద్యార్థులలో క్రమశిక్షణ నెలకొల్పి వారిని చైతన్య వంతులను కావించి, నాటి కొత్వాల్ అయిన రాజా బహదుర్ ఆశీస్సులతో 1926 మే 10వ తేదీన 'గోలకొండ' పత్రికను ప్రారంభించారు. పోలీస్ చర్య వరకు ప్రతాపరెడ్డి 'గోలకొండ' పత్రికా సంపాదకులుగా పనిచేసారు. 1930లో మెదక్ జిల్లా జోగిపేటలో జరిగిన మొట్టమొదటి 'ఆంధ్ర మహాసభ'కు అధ్యక్షత వహించారు. కార్యాకలాపాలన్ని తెలుగులోనే జరగాలంటూ తీర్మానం చేయించారు. 1951 లో ప్రతాపరెడ్డి పులిజాల హనుమంతరావు తో కలిసి 'ప్రజావాణి' దినపత్రికను స్థాపించి రెండేళ్ళు నడిపారు. ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి పట్ల ప్రగాఢమైన అభిమానం ఉండేది. ప్రజలలో విజ్ఞాన వికాసానికి గొప్ప రచనలు చేశారు. తెలంగాణా ప్రజల భాషనుకాని, సంస్కృతినిగాని తక్కువ చేసి మాట్లాడితే సహించేవారు కాదు. తెలంగాణలో తెలుగు కవులు లేరన్న ముడుంబ వెంకట రాఘవాచార్య వ్యాఖ్యలకు స్పందించి, 354 మంది తెలంగాణ కవుల పరిచయాలతో కూడిన 'గోల్కొండ కవుల సంచిక'ను విడుదల చేశారు సురవరం. ఆయన నిజాం రాష్ట్ర పాలన, మొగలాయి కథలు, సంఘోద్ధరణ, ఉచ్చల విషాదము, గ్రంథాలయము, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, యువజన విజ్ఞానం మొదలైన రచనలు, దాదాపు 40 గ్రంథాలు రచించారు. సురవరం రచించిన 'ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 'కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు' లభించింది. దానిలో దాదాపు వెయ్యేళ్ల ఆంధ్రుల చరిత్రను నమోదు చేశారు. తెలంగాణలో గ్రంథాలయోద్యమంలో ప్రతాపరెడ్డి ప్రముఖపాత్ర వహించారు. 1942లో ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. 1943లో ఖమ్మంలో జరిగిన గ్రంథాలయ మహాసభకు, 1944లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తుకు ఆయనే అధ్యక్షులు.1952 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో, మిత్రుల ఒత్తిడిపై వనపర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పక్షాన పోటీచేసి విజయం సాధించారు. కాని రాజకీయాలు ఆయనకంతగా రుచించలేదు. త్యాగము, దేశభక్తి, భాషాభిమానం ప్రజా శ్రేయస్సు పరమార్థంగా జీవించిన సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగష్టు 25న దివంగతులయ్యారు. అయన సేవలు అందుకొనని సంస్థ తెలంగాణలో లేదంటే అతిశయోక్తి కాదు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులుగా పనిచేశారు. శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం, వేమన ఆంధ్ర భాషా నిలయం, హిందీ ప్రచారసభ తదితర సంస్థల ప్రగతికి ఎంతో కృషి చేశారు. తెలుగు జాతికి అయన చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదు లోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం ఉంది. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులుగా, పత్రికా సంపాదకులుగా, న్యాయవాదిగా, రచయితగా, సంఘ సంస్కర్తగా, ప్రజా ప్రతినిధిగా, చరిత్ర కారునిగా, పరిశోధకుడుగా, పండితుడుగా, క్రియాశీల ఉద్యమ కారుడుగా బహుముఖాలుగా సాగిన సురవరం ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ఒక అధ్యాయం. ఆయన తెలుగు ప్రజలకు వరం..

# జానపద చిత్ర బ్రహ్మ బి.విఠలాచార్య

పాతతరం, కొత్తతరం తరం ఎదైనా తెలుగు సినిమా ప్రేక్షకులకు బి.విఠలాచార్య పేరు పరిచయం చేయాల్సిన అవసరం లేదంటే అతిశయోక్తి కాదేమో. నటసార్వభౌముడు నందమూరి, కత్తి వీరుడు కాంతారావు ను సినీ ప్రేక్షకుల హృదయాలలో చిరస్థా యిగా నిలిచిపోయే రీతిలో సినిమాలు తీసి, వారికి మాస్ ఫాలోయింగ్ కల్పించింది విఠలా చార్య అనడంలో అతిశయోక్తి కి తావే లేదేమో. మాయలూ, మంత్రాలూ, ఇంద్ర మహేంద్ర జాలాలు, మానవాతీత శక్తులు, టక్కుటమార విద్యలూ, క్షుద్ర శక్తులు, తన చిత్రాలలో చూపించే సాటి రాని మేటి ప్రతిభా శాలి ఆయన. ఒక చిత్రానికి, మరో చిత్రానికి పోలిక లేకుండా, చిత్ర విచిత్ర వినూత్న ఆలోచనలను సాకారం చేసిన అపూర్వ సన్ని వేశాల సృష్టికర్త ఆయన. అందుకే విఠలాచార్య జానపద చిత్ర బ్రహ్మ గా సుపరిచితుడు. ఆయన సినిమాల్లో నటీ నటులే కాకుండా జంతువులు, పక్షులు, అపరిచిత రూపాలు పాత్ర దారులై ఉండడం విశేషం. దర్శకత్వ ప్రతిభకు తోడు, నిర్మాతగా ప్రేక్షకులను ఆకర్షించే సెట్టింగులను రూపొందించడం ప్రత్యేకం. బి.విఠల ఆచార్య లేదా బి.విఠలా చార్య (జనవరి 20, 1920 - మే 28, 1999) 'జానపద బ్రహ్మ' అని పేరు పొందిన తెలుగు సినిమా దర్శకులు, నిర్మాత. తెలుగు, తమిళ, కన్నడ భాషలలో 70 చిత్రాలను రూపొందించిన ఆయన 1920 జనవరి 28 న కర్ణాటకలో ఉడిపిలో జన్మించారు. కొంతకాలం సర్కస్ కంపెనీలో జంతువుల ఆలనా పాలనా చూడడం చేత వాటిని తన చిత్రాలలో ఎలా వినియోగించు కోవాలో తర్ఫీదు పొందాడు. ఆయన ఎన్నో జానపద చిత్రాలకు అద్భుతమైన దర్శకత్వం వహించాడు. అప్పటి పరిమితమైన సాంకేతిక పరిజానముతో ఆయన చూపించిన ప్రతిభ అసామాన్య మైనది. చాలా కొద్ది ఖర్చుతో ఆయన కనుల కింపైన జానపద కళా ఖండాలను రూపొందించాడు. 1942 లో చిత్రరంగ ప్రవేశము చేసిన ఆయన నిర్మాతగా డి.శంకర్ సింగ్ తో కలిసి దాదాపు 18 చిత్రాలను తమ మహాత్మా పిక్చర్స్ పతాకముపై నిర్మించారు. వీటిలో సాంఘిక చిత్రాలే అధికం. తొలిసారిగా తెలుగులో 1953లో షావుకారు జానకి ప్రధాన పాత్ర పోషించిన కన్యాదానం చిత్రానికి దర్శకత్వము వహించాడు. క్రమంగా తెలుగులో నిర్మాతగా, దర్శకునిగా కూడా రాణించి అనేక జానపద చిత్రాలను తీశాడు. అయన దర్శకత్వం వహించిన చిత్రాలలో 15 చిత్రాలు నందమూరి తారక రామారావు నటించినవే అందులో 5 చిత్రాలను విఠలాచార్యే స్వయంగా నిర్మించాడు. ఆయన చిత్రాలలో హేతుబద్ధతకు తావే లేదు. 'అదెందుకు, ఎలా జరిగింది?' అన్న ప్రశ్నలు ఉత్పన్నం కావు. ప్రేక్షకులను ఆహ్లాద పరచడమే ముఖ్యం. తెలుగు చందస్సుకు సంబంధించిన "యమాతారాజభానసలగం" అనే సూత్రాన్ని రాజనాల మాంత్రికుని తాంత్రిక మంత్రంగా పెట్టినా, ప్రేక్షకులు ఆనందించారు, ఆదరించారు. అందుకే ప్రజల నాడిని, వారు ఇష్టపడే అంశాలను దొరికి పుచ్చుకుని, ట్రిక్కులు చేయిం చడంలో అందె వేసిన చేయిగా ఖ్యాతిని గడించాడు. సినిమా నిర్మాణంలో 'పొదుపు'ను ఎలా చేయాలో, అతి తక్కువ ఖర్చుతో ఎలా సినిమా నిర్మించాలో ఆయన కు తెలిసినంత మరెవరికీ తెలియ దేమో. అలా వ్యాపారాత్మక చిత్రాలు చేసి విజయం సాధించి, ఆ కళలో తనకు ఎవరూ సాటి రారని రుజువు చేసుకున్నాడు. ఎన్నెన్నో దృశ్యాలు...అన్నీ ఒకే ఒక సెట్లో ఇమిడి పోయేవి. సామాన్య జనానికీ, సినిమా చూట్టంలో లీనమైపోయే ప్రేక్షకులకు ఈ తేడాలు అక్కర్లేదని విఠలాచార్య విశ్వసించే వారు. అలాగే కాస్ట్యూమ్స్, ఆభరణాలూ, ప్రతి సినిమాకీ మార్చవలసిన అవసరం లేదు ముఖ్యపాత్రకి తప్ప అని నమ్మి చేసి చూపించాడు. 'నటీనటుల కాల్ షీట్లు గల్లంతైతే, వాళ్లని చిలకలుగానో, కోతులుగానో మార్చడం ఆయనకే చెల్లింది' అని ఒక సందర్భంలో కాంతారావు వివరించాడు.కన్యాదానం (1955), పెళ్ళి మీద పెళ్ళి (1959), కనకదుర్గ పూజా మహిమ (1960), బందిపోటు (1963), అగ్గి బరాటా (1966), చిక్కడు దొరకడు (1967), నిన్నే పెళ్ళాడుతా (1968) - ఈ చిత్రానికి కథ, చిత్రానువాదం, బి.విఠలా చార్య, దర్శకత్వం బి.వి.శ్రీనివాస్‌బీ భలే మొనగాడు (1968), ఆలీ బాబా 40 దొంగలు (1970), లక్ష్మీ కటాక్షం (1970), విజయం మనదే (1970), రాజకోట రహస్యం (1971), జగన్మోహిని (1978), గంధర్వ కన్య (1979), మదన మంజరి (1980) తదితర చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. విఠలాచార్య ఎంతో దక్షత, బాధ్యత గల నిర్మాత. నటీ నటులకు, టెక్నీషియన్లకు తాను ఇస్తానన్న మొత్తాన్ని విభజించి ప్రతినెలా ఒకటో తేదీకల్లా - చిన్నా, పెద్దా అందరికీ చెక్కులు అందించడం ఆయనకే చెల్లింది. టైముకి ముందుగానే షూటింగ్ పూర్తిచేసి, అనుకున్న తేదీకి సినిమా విడుదల చెయ్యడం ఆయనకే సాధ్యమైంది. అలాగే నటీనటులకి కాల్ షీట్స్ అడ్జస్ట్ చెయ్యడంలో కూడా ఆయన 'నంబర్‌వన్' అనిపించు కునేవాడు. ముందుగా చెబుతే, ఒప్పుకున్న డేట్స్‌ని అటూ, ఇటూగా మార్చి చిన్న, పెద్ద నటీనులందరికీ, సహాయ పడేవాడు. వేషాలకోసం ఆఫీసులకి వెళ్తే విఠలాచార్య వచ్చిన ప్రతీ ఒక్కరినీ తన గదిలోకి పిలిచి, కూచోబెట్టి కాఫీ ఇచ్చి మాట్లాడి పంపించే వాడు. ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న జానపద చిత్ర బ్రహ్మ 1999, మే 28 న 80 యేళ్ల వయసులో మద్రాసులోని కన్నుమూశారు.

## గ్రౌండ్ లెవల్ లో అనుకున్నంత ఈజీ కాదా

అనంతపురం, మే 28, జేసీ ప్రభాకర్ రెడ్డి సీనియర్ నేత. ఆయన ప్రతి మాట ఆవేశంతో మాట్లాడినప్పటికీ అందులో ఏదో ఒక అర్థం ఉంటుందంటారు. అలాంటి జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు కూటమి పార్టీల్లో కొంత ఆలోచనలో పడేశాయి. ఇంకా కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాకముందే జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా అనేశారంటి? అన్న కామెంట్స్ మొదలయ్యాయి. జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అద్దం పడుతున్నాయని కొందరు అంటుంటే.. ఏడాదిలోనే ఆయన అలా ఎలా చెప్పేస్తారంటూ మరికొందరు జేసీ వ్యాఖ్యలను కొట్టిపారేస్తున్నారు. జేసీ ఏ సందర్భంలో ఆ వ్యాఖ్యలు చేశారో తమకు తెలియదని అప్పటికే జనం పల్స్ ఎలా తెలుస్తుందని ప్రశ్నిస్తున్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఒక సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చాలా తీవ్రమైన పోటీ ఎదుర్కొనాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఆయన ఒక్క తాడిపత్రి నియోజకవర్గాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ వ్యాఖ్యలు చేయలేదట. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితిపై ఆయన తెలుసుకుని అలా మాట్లాడారని కొందరు టీడీపీ నేతలే చెబుతున్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల ఎన్నికలకు ముందున్న సానుకూలత ఇప్పుడు లేదని అర్థం వచ్చేలా ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కూటమికి 164 అసెంబ్లీ స్థానాలు వచ్చాయి. వైసీపీ కేవలం రాష్ట్రంలో పదకొండు ఎమ్మెల్యే స్థానాలకే పరిమితమయింది. అయితే ఈసారి గట్టి పోటీ ఉంటుందని చెప్పడం అంటే జేసీ క్యాలిక్యులేషన్ ఏంటి అన్న దానిపై కూటమి పార్టీల్లో చర్చ జరుగుతుంది.కూటమి ప్రభుత్వం ఏడాది గడుస్తుంది. జూన్ 12వ తేదీ నాటికి ఏడాది పూర్తవుతుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పింఛను నాలుగువేల రూపాయలకు పెంచింది. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించింది. మిగిలిన హామీలను అమలుపర్చడానికి వరసగా జూన్ పన్నెండోతేదీ నుంచి క్యాలెండర్ విడుదల చేస్తామని, నెలకు ఒక హామీని అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. వచ్చే నెలలో రెండు ప్రతిష్టాత్మకమైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభం కానున్నాయి. ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే బహిరంగంగా ప్రకటించారు. డేట్ కూడా చెప్పారు కాబట్టి ఇది ఖచ్చితంగా నాడు అమలు చేయాల్సిందే. ఈ సమయంలో మరో నాలుగేళ్ల పాలన ఉన్న సమయంలోనే జేసీ ప్రభాకర్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేయడం అంటే కూటమి ప్రభుత్వ తీరును తప్పుపట్టడమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతి గల్లీని క్లీన్ గా ఉంచడమే ఫ్రీ మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యం: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




హైదరాబాద్, మే 27: ప్రతి గల్లీని క్లీన్ గా తీర్చిదిద్దడమే ఫ్రీ మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యమని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. హైదరాబాద్ నగరాన్ని క్లీన్ గా ఉంచడమే ధ్యేయంగా ఫ్రీ మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ ను నగర్ వ్యాప్తంగా ఉన్న 150 వార్డులో యుద్ధ ప్రాతిపదికన కొనసాగించడం జరుగుతుందన్నారు. ఫ్రీ మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ జోన్ లోని కార్పొరేటర్లు, అధికారులతో మేయర్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఒక్కొక్క వార్డులో మూడు లేదా నాలుగు రోజుల్లో గల్లీ గల్లీ క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క వార్డును పూర్తి చేసిన తర్వాత ప్రజలు చెత్త బయట వేసిన సందర్భంలో ఫైన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటోతో లింక్ చేయడం జరిగిందని, వారు స్వచ్ఛ ఆటో డ్రైవర్ కు నెల నెల నిర్దేశించిన రుసుం ఇవ్వకున్నా తప్పనిసరిగా స్వచ్ఛ ఆటో కే వేసే విధంగా డిప్యూటీ కమిషనర్లు, శానిటేషన్ అధికారులు వారికి అవగాహన కల్పిస్తున్నారని మేయర్ తెలిపారు. చెత్తతో పాటు భవన నిర్మాణ వ్యర్థాలు డ్రైనేజీ క్లీనింగ్ కూడా చేస్తారని, ఈ విషయంలో జలమండలి అధికారులు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ముందస్తు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ వలన పరిశుభ్రత వలన ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలందరూ సహకరించాలని మేయర్ కోరారు.

ఎల్బీనగర్ నగర్ జోన్ లో కార్పొరేటర్లు, అధికారులతో సమావేశం అనంతరం మేయర్ మీడియా తో మాట్లాడుతూ... కార్పొరేటర్లు వారి వారి వార్డులో ఉన్న సమస్యలను విన్నవించారని, వాటిని యుద్ధ ప్రాతిపదిక పరిష్కారం చేస్తామన్నారు. ముఖ్యంగా పార్కుల అభివృద్ధి శానిటేషన్, స్టార్మ్ వాటర్ నాలా, నాలా అభివృద్ధి, సిసి రోడ్ల సమస్యలు విన్నవించారని, కొన్ని సమస్యలు జోనల్ స్థాయిలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని మరికొన్ని హెడ్ ఆఫీస్ పరిధిలో ఉన్నాయని, తాను జీహెచ్ఎంసీ కమిషనర్, వివిధ విభాగాల హెచ్ఓడి లతో సమావేశం ఏర్పాటు చేసి అవసరమైతే ప్రభుత్వ దృష్టి తీసుకుపోతామన్నారు. ముఖ్యంగా కొన్ని కాలనీలు పెరుగుతున్న నేపథ్యంలో శానిటేషన్ కార్మికుల సంఖ్య పెంచాలని కోరారని చెప్పారు. అదే విధంగా ఎస్.ఎఫ్.ఏ లు దీర్ఘకాలికంగా ఒకే చోట పని చేస్తున్నారని, వారిని బదిలీ చేయాలని మెజారిటీ కార్పొరేటర్లు కోరినట్లు మేయర్ వివరించారు. వీధి లైట్ల పై కూడా సమస్యలు విన్నవించారని, గతంలో ఉన్న ఈ ఈ ఎస్ ఎల్ కాంట్రాక్ట్ పూర్తి అయినందున వారి సబ్ కాంట్రాక్టర్లలతో కొంత కాలం జిహెచ్ఎంసి నిర్వహిస్తున్నారు. కొందరు కార్పొరేటర్లు విద్యుత్ శాఖ నుండి వచ్చిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ లు డిప్యూటేషన్ పై రావడంతో వారికి జీతాలు ఎక్కువ మొత్తంలో చెల్లిస్తున్నారని, అయినా వారితో ఏమి లాభం లేకుండా పోతున్నారని, వీధి దీపాల నిర్వహణ ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ కు బాధ్యత ఇవ్వాలని కోరారు. త్వరలో కమిషనర్ స్టాండింగ్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రతి పనిలో అధికారులు కార్పొరేటర్లను ఇన్వాల్వ్ చేయాలని, ఏ పని చేపట్టిన కార్పొరేటర్ల కు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు మేయర్ వెల్లడించారు. కుక్కల బెడద నివారణకు అన్ని చర్యలు తీసుకున్నట్లు దేశంలో మరెక్కడా లేని విధంగా జీహెచ్ఎంసీ ఎక్కువ శాతం కుక్కలకు స్టెరిలైజేషన్ చేసినట్లు వివరించారు.



అంతకు ముందు జరిగిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ... ఎల్బీనగర్ జోన్ లో అధిక నిధులు మంజూరు చేసినట్లు అయినప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మేయర్ ఎల్బీనగర్ జోన్ కు వచ్చిన సందర్భంగా కార్పొరేటర్ ఒక్కరికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కార్పొరేటర్లు మేయర్ ను కోరారు. ఈ సమావేశంలో జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ... కార్పొరేటర్ లు సూచించిన అంశాలను క్షేత్రస్థాయిలో, పర్యటించి జోనల్ స్థాయిలో పరిష్కారం అయ్యే వాటికి పరిష్కరిస్తామని అవసరమైన నిధుల కోసం కమీషనర్ గారికి నివేదించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో ఎస్.ఈ అశోక్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు, కార్పొరేటర్లు కొప్పుల నరసింహ రెడ్డి, కె.నవజీవన రెడ్డి, ఎం.లచ్చి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వంగా మధుసూదన్ రెడ్డి, శ్రీమతి అరుణ, శ్రీమతి బానోతు సుజాత, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో వజ్రాల వేట, రైతుకు దొరికిన రూ.30లక్షల వజ్రం

కర్నూలు, మే 28, తొలకరి వర్షాలు కురవగానే కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల వేట మొదలవుతుంది. ఈ ఏడాది వానలు ముందే పలకరించడంతో కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకులాట మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి రూ.30లక్షల విలువైన వజ్రం దొరికినట్టు విస్తృతంగా ప్రచారం జరిగింది.తొలకరి వర్షాలు కురుస్తుండటంతో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో వజ్రాల వేట ప్రారంభమైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వచ్చి పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. చిన్న వజ్రం దొరికినా తమ జీవితాలు మారిపోతాయనే ఆశతో పొలాలను జల్లెడ పడుతున్నారు. తుగ్గలితో పాటు పరిసర ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకుతున్న వారితో సందడిగా మారింది.తొలకరి ప్రారంభం కావడంతో కర్నూలు జిల్లా పొలాల్లో వజ్రాల వెదుకులాట మొదలైంది. ఈ క్రమంలో వజ్రాలను వెదుకుతున్న వారిలో ఒకరికి అదృష్టం వరించినట్టు ప్రచారం జరిగింది. కర్నూలు జిల్లా మద్దికెర మండలంలోని పెరవలి కొల్లాపూర్ లక్ష్మీదేవి ఆలయం ప్రాంతంలో ఆదివారం ఒకరికి ఖరీదైన వజ్రం లభించినట్టు తెలుస్తోంద రంగు రాళ్లను వెదుకుతున్న క్రమంలో రూ.30 లక్షల విలువ చేసే వజ్రం దొరికినట్లు సమాచారం అందడంతో గ్రామానికి చెందిన ఒక వ్యాపారి పొలం వద్దకే వెళ్లి వజ్రాన్ని కొనుగోలు చేశారు. అప్పటికే ఆ సమాచారం ఊరంతా తెలిసిపోయింది. వజ్రం కొనుగోలు గురించి పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు చేస్తున్నారు.పెరవలికి చెందిన ఓ రైతుకు ఆదివారం వజ్రం లభిం చగా రూ. లక్షన్నర రుపాయలు చెల్లించి ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. ఏటా వర్షాలు మొదలైన సమయంలో పొలాల్లో వజ్రాల అన్వేషణకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలి వస్తారు. అదృష్టం కలిసొస్తే క్షణాల్లో లక్షలు సంపాదించ వచ్చని ఎక్కడెక్కడి నుంచో కర్నూలుకు వస్తుంటారు.ఈ క్రమంలో జొన్నగిరి గ్రామంలో పొలం పనులు చేస్తున్న ఓ వ్యవసాయ కూలికి వజ్రం లభించింది. దానిని స్థానిక వ్యాపారి రూ. 1.50 లక్షలకు కొనుగోలు చేశాడు. జిల్లాలోని జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, రాంపురం గ్రామాల్లో స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి జనం వచ్చి వర్షాకాలం ఎర్ర నేలల్లో వజ్రాన్వేషణ చేస్తుంటారు.ర్నూలు జిల్లాలోని తుగ్గలి, మద్దికెర, జొన్నగిరి, పగిడిరాయి, పెరవలి, మహానంది, మహాదేవపురం ప్రాంతాలకు ఏటా వజ్రాల వేట కోసం జనం తరలి వెళుతుంటారు. తొలకరి వర్షాలకు మట్టి కరిగినప్పుడు వజ్రాలు, విలువైన రంగురాళ్లు బయటపడటం ఎన్నో ఏళ్లుగా జరుగుతోంది. 2021లో ఒక రైతుకు రూ.1.2 కోట్ల విలువైన 30 క్యారట్ల వజ్రం దొరికిందని ప్రచారం జరిగింది. ఖరీదైన రాళ్లను కొనుగోలు చేసే వ్యాపారులు కూడా స్థానికంగా ఉన్నారు.

# స్పోర్ట్స్ కోటా లో దొంగాట

నెల్లూరు, మే 28, క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లను సొమ్ము చేసుకునేందుకు కొందరు నేతలు, కొన్ని క్రీడా సంఘాలు ప్రయత్నిస్తున్నాయని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ఆరోపించింది. క్రీడల్లో నకిలీలను తొలగించి.. అసలైన క్రీడాకారులకు న్యాయం చేయాలని, అర్హులకే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు దక్కాలని డిమాండ్ చేస్తున్నారు.ఏపీ మెగా డిఎస్సీ 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో శాప్ నిబంధనల తీరుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో డీఎస్సీ క్రీడా కోటా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై వెంటనే దర్యాప్తు జరగాలని ఏపీవోఏ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం డిమాండ్ చేశారు.మెగా డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో భాగంగా చేపట్టిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ఉన్న ప్రాధాన్యతను ఎత్తివేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అవినీతి అక్రమాలకు దారి తీస్తుందని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు న్యాయం జరగాలంటే సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీవోఏ సర్వసభ్య సమావేశం విజయవాడలో జరిగింది.క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి పతకాలు సాధించిన క్రీడాకారులకు క్రీడా సంఘాలు సర్టిఫికెట్‌లను మంజూరు చేస్తాయని, క్రీడల్లో ప్రవేశించిన కొందరు దొంగలు అసలైన క్రీడాకారులకు కాకుండా క్రీడల్లో ఎలాంటి ప్రాతినిధ్యం లేని వ్యక్తులకు సర్టిఫికెట్‌లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు.క్రీడల్లో అక్రమాలతో సంవత్సరాల తరబడి కఠోర శిక్షణ తీసుకుని, నిరంతర శ్రమతో సర్టిఫికెట్ సాధించిన అసలైన క్రీడాకారులకు అన్యాయం జరుగుతందన్నారు. ఉద్యోగాల భర్తీ సమయంలో క్రీడాకారులు ధరఖాస్తునకు జతపర్చిన క్రీడా సర్టిఫికెట్ అసలైనదా..?, నకిలీదా..? అనే విషయాన్ని క్రీడా సంఘాలు ధృవీకరించాల్సి ఉండగా అవేమి లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడంపై సందేహాలు వ్యక్తం చేశారుడీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీల్లో క్రీడా సంఘాలకు ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో అక్రమాలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఉన్న రోజుల్లోనే జూడో పేరుతో నకిలీ సర్టిఫికెట్‌లతో సచివాలయాల్లో, పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాలు పొందారని, దానిపై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.జూడోలో నకిలీ సర్టిఫికెట్‌లతో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను సేకరించి, పూర్తి ఆధారాలతో 2024 సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని, దీనిపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, శాప్‌లో ఉన్న కొందరు అధికారులు నకిలీ సర్టిఫికెట్లకు సూత్రధారులని ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు అన్యాయం చేస్తూ.., నకిలీలకు, క్రీడా కేటుగాళ్లకు శాప్ కొమ్ము కాస్తున్నారని, జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై తిరుపతిలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సర్టిఫికెట్‌ల వాస్తవికతను రుజువు చేసే ఫాం?2 లను గుర్తింపు లేని సంఘాలకు క్రీడా సంఘాలకు శాప్ పంచి పెడుతుందని ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ టాప్?9 ప్రయారిటీ జాబితాను రాష్ట్రంలోనూ అమలు చేయాలని, క్రీడల్లో అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్ క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆ తరువాత మిగిలిన క్రీడాంశాలకు, ఆ తరువాత కేటగిరి?బి క్రీడాంశాలకు అవకావం ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్రీడల్లో రాజకీయ జోక్యం తగదని, అన్ని క్రీడా సంఘాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో అసలైన క్రీడాకారులకు న్యాయం చేసి, నకిలీ క్రీడాకారులు, క్రీడా సంఘాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పురుషోత్తం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాక్సింగ్, జూడో, ఫుట్‌బాల్, రెజ్లింగ్, స్క్వాష్, సైక్లింగ్, హ్యాండ్‌బాల్, తైక్వాండో, ఫెన్సింగ్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు

రాజమండ్రి, మే 28, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు కనిపిస్తున్నాయి. కామెడీతో పాటు కథ.. సాగతీత.. డైరెక్షన్ ఇలా ఒకటేమిటి.. ఏపీ రాజకీయాల్లో కావాల్సినంత సినిమా కనిపిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. ఎవరైనా సమ్మెకు ఎప్పుడైనా దిగే అవకాశముంది. అయితే అది తమ నేతకు సంబంధించిన సినిమా విడుదలయినప్పుడే ఈ థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకోవడం ఏంటన్న ప్రశ్న మాత్రం ఎవరికీ అర్థం కాకుండా ఉంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ వచ్చే నెల 12వ తేదీ విడుదలవుతున్న సందర్భంగా జూన్ ఒకటోతేదీ నుంచి సమ్మెకు దిగాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. నిజానికి థియేటర్లకు నష్టం వస్తున్నది జనాల రాక. జనాలు ఎందుకు వస్తున్నారన్న విషయం మాత్రంపై ఎగ్జిబిటర్లు ఇంత వరకూ దృష్టి పెట్టలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. సినిమాకు వెళితే టిక్కెట్ ధర వందల రూపాయలు ఉండగా, అంతకు మించి చిరుతిండ్ల ధరలు ఉండటం కూడా ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేసిందనే చెప్పాలి. ఎటూ మూడు నెలల్లో ఓటీటీలోకి వస్తుందని భావించి అంత డబ్బును భరించలేక సినిమాను చూసేందుకు థియేటర్లకు కూడా రాలేకపోతున్నారు. పాప్ కార్న్ నాలుగు వందల రూపాయలా? సమోసా రెండు నూట నలభై రూపాయలా? ఈ రేట్లు బయట చూసుకుంటే ఇంత అబ్ నార్మల్ గా ఉన్నప్పటికీ ప్రభుత్వం కానీ, థియేటర్ల యాజమాన్యం కానీ పట్టించుకోవడం లేదు. మరొక వైపు ఇప్పుడు థియేటర్ల ఎగ్జిబిటర్ల నిర్ణయంతో ఇటు జనసేన అటు వైసీపీల మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఎగ్జిబిటర్లు తమకున్న సమస్యలను చెప్పుకునే వీలుంది. అలాగే వాటిని పరిష్కరించాల్సింది డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు. అందుకే వారు తమ ప్లాట్ ఫారంలో చర్చించి నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. కేవలం థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకుంటే పవన్ కల్యాణ్ సినిమాను దెబ్బ కొట్టినంత మాత్రాన నష్టపోయేది థియేటర్ల యజమానులే. ఆ విషయం వారికి కూడా తెలుసు. కానీ ఇది అటు ఇటు తిరిగి రాజకీయ రంగు పులుముకుంది. దీనిపై పవన్ కల్యాణ్ కార్యాలయం స్పందించడంతో మరింత జటిలమయింది. .. తాము వ్యాపారాలు చేసుకునే వారమని, ప్రభుత్వంతో ఏం సంబంధమని ఎగ్జిబిటర్లు ప్రశ్నిస్తున్నారు. కానీ అదే సమయంలో జనసేన నేతలు కూడా గతంలో పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వం హయాంలో తన సినిమా విడుదల చేసిన సమయంలో చేసిన కామెంట్లతో కూడిన వీడియోలను విడుదల చేస్తున్నారు.ముఖ్యమంత్రిని కలవాల్సిన అవసరం ఏముందనినాడు ప్రశ్నించిన పవన్ ఇప్పుడు ముఖ్యమంత్రిని ఎందుకు కలవలేదంటూ సినీ పెద్దలను ప్రశ్నించడం ద్వారా కొంత నాలుక మడత వేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇక చర్చలు జరపడానికి తాము సిద్ధమంటూ ప్రభుత్వం ప్రకటించినా ఎగ్జిబిటర్లు మాత్రం తమ సమస్య ప్రభుత్వం వద్ద లేదని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల వద్దనే ఉందని చెబుతున్నారు. ఈ థియేటర్ల బంద్ మొదలయ్యే అవకాశం పెద్దగా లేకపోయినా ఏపీ రాజకీయాలు మాత్రం ప్రస్తుతం సిల్వర్ స్క్రీన్ చుట్టూనే తిరుగుతున్నాయి.

## విశాఖలో హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు

విశాఖపట్టణం, మే 27, విశాఖపట్నం వెళ్లాలనుకుంటున్నారా.. విశాఖ అందాలను ఒక్కరోజులో చుట్టిరావాలనుకుంటున్నారా.. అలాంటి వారికి గుడ్ న్యూస్. విశాఖకు వెళ్లే సందర్శకులతో పాటుగా, స్థానికులకు కూడా ఉపయోగకరంగా, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేలా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కీలక ఆలోచన చేస్తోంది. విశాఖలో హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులను నడిపే ఆలోచన చేస్తోంది. ఈ మేరకు రెండు డబుల్ డెక్కర్ బస్సులో కొనుగోలు కోసం జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.విశాఖపట్నం వాసులకు, అలాగే విశాఖను సందర్శించే టూరిస్టులకు డబుల్ ధమాకా.. త్వరలోనే డబుల్ డెక్కర్ బస్సులు విశాఖ వీధుల్లో చక్కర్లు కొట్టనున్నాయి. విశాఖపట్నంలో కనెక్టివిటీని మెరుగుపరచడానికి, అలాగే పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు గానూ గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్.. హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సులను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తోంది. పర్యాటకులతో పాటుగా స్థానికులకు కూడా సౌకర్యవంతమైన రవాణాను అందించేందుకు జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ఆలోచన చేస్తోంది. అందులో భాగంగా విద్యుత్తుతో నడిచే రెండు డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలు చేయాలని భావిస్తోంది. ఇందులో ఒకటి ఎయిర్ కండిషన్డ్ కాగా.. మరొకటి నాన్ ఏసీ డబుల్ డెక్కర్ బస్సు. ఈ మేరకు రెండు డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలు చేసేందుకు జీవీఎస్‌సీసీఎల్ ప్రతిపాదనలను కోరుతోందిఈ రెండు డబుల్ డెక్కర్ బస్సులను విశాఖపట్నంలోని అన్ని ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల మీదుగా నడపనున్నారు. పర్యాటక శాఖ భాగస్వామ్యంతో కలిసి ఈ ప్రాజెక్టు చేపట్టాలని జీవీఎంసీ ఆలోచిస్తోంది. విశాఖలోని ముఖ్యమైన ప్రదేశాలను చుట్టేసేలా ఈ బస్సులను తీసుకువస్తే పర్యాటకులకు మరింత అనుకూలంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఒక్కరోజులోనే విశాఖలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను చుట్టేయాలనుకునేవారికి ఈ హోహో డబుల్ డెక్కర్ బస్సులు అనుకూలంగా ఉంటాయి. తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతమైన ప్రయాణంతో విశాఖ అందాలను ఆస్వాదించవచ్చు. అలాగే అటు స్థానికులకు కూడా ఉపయోగపడతాయి.హాప్ ఆన్ హాప్ ఆఫ్ విధానం వలన ప్రయాణికులు ఒకచోట బస్సు ఎక్కి, తమకు ఇష్టమైన ప్రదేశంలో దిగొచ్చు. అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించిన తర్వాత.. ఆ వెనుక వచ్చే బస్సులో తిరిగి ప్రయాణించే వీలుంటుంది. దీంతో తమకు ఇష్టమైన చోట దిగి.. మళ్లీ వెనుక వచ్చే బస్సులో ఖర్చు లేకుండా ప్రయాణించే వీలును ఈ హాప్ ఆన్ హాప్ ఆఫ్ విధానం కల్పి?స్తుంది. ఇక ఈ బస్సులు విద్యుత్ ఆధారంగా నడుస్తాయి. దీంతో పర్యావరణ కాలుష్యం ఉండదని అధికారులు చెప్తున్నారు. డబుల్ డెక్కర్ బస్సులు కావటంతో బస్సులో ప్రయాణిస్తూ అద్దాల మధ్య నుంచి విశాఖ అందాలను వీక్షించే అవకాశం కలుగుతుంది. ఈ బస్సులు అందుబాటులోకి వస్తే విశాఖలో ప్రైవేట్ వాహనాల వినియోగం తగ్గించేందుకు ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు,విశాఖపట్నానికి మనదేశంలోని ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా సందర్శకులు వస్తుంటారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండేలా ఈ బస్సులను తేవాలని జీవీఎంసీ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ బస్సులను ఆర్కే బీట్, తోట్లకొండ, టీయూ- 142 , రుషికొండ బీచ్, తెన్నేటి పార్క్, కైలాసగిరి, సింహాచలం ఆలయం, భీమిలి బీచ్ నడిపే ఆలోచనలో ఉన్నారు. పర్యాటకులకు ఆ ప్రాంత విశేషాలను వివరించేందుకు గైడ్ లేదా ఆడియో, వీడియో ప్రజెంటేషన్ ఏర్పాటు చేయనున్నారు. మొత్తానికి ఈ హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి వస్తే ఒక్క టికెట్‌తో విశాఖలోని ప్రముఖ ప్రాంతాలను అన్నింటినీ చుట్టేసిరావచ్చు

## కడప మహానాడులో అతిధులను పలకరించనున్న గోదావరి ఆవకాయ ఘాటు

కడప టీడీపీ మహానాడు లో గోదావరి ఆవకాయ అతిధులను పలకరించాయి. ఇందుకోసం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ట్రక్కుల్లో కడపకు వేలాది పచ్చడి మామిడికాయలు తరలివెళ్లాయి. కొత్త అవకాయను సిద్ధం చేయటానికి మామిడి ముక్కలు కొట్టే వారిని, పచ్చడి పెట్టే వారిని సైతం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి దెందులూరు నుంచి కడపకు దెందులూరు ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. మహానాడు శిబిరం వద్ద ప్రారంభమైన కొత్త అవకాయ వంటకం ఏర్పాట్లను చింతమనేని స్వయంగా పర్యవేక్షించారు. కొత్త ఆవకాయ వంటకంలో చింతమనేని తో పాటు తాము సైతం అంటూ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి శ్రీ రాధాకృష్ణ చేయి కలిపారు. తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలకు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వంటకాల తయారీ, నాణ్యత, వడ్డింపు అంశాలను పర్యవేక్షించే భోజనాల నిర్వహణ కమిటీలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు పార్టీ అధిస్థానం బాధ్యతలు అప్పగించింది.

# దేవినేని అవినాష్ స్థానంలో కేశినేని శ్వేత

విజయవాడ, మే 27 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత యాక్టివ్ కావాలని భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కీలక నియోజకవర్గాల్లో ఇన్చార్జిలను మార్చాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. వచ్చేనెల 12 నాటికి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. అయితే ఈ ఏడాది కాలంలో చాలా నియోజకవర్గాల్లో పరిస్థితి సైలెంట్ గా ఉంది. అటువంటి చోట్ల కొత్త నాయకత్వాన్ని తేవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ముఖ్యంగా పార్టీలో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని చూస్తున్నారు. అందులో భాగంగా విజయవాడ నగరం విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారని తెలుస్తోంది. ముఖ్యంగా విజయవాడ తూర్పు నియోజకవర్గానికి కొత్త నేతను ఇన్చార్జిగా నియమిస్తారని సమాచారం. ఇప్పటికే దీనిపై ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అన్ని కుదిరితే ఒక ప్రకటన కూడా చేస్తారని సమాచారం.ప్రస్తుతం విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జిగా యువనేత దేవినేని అవినాష్ ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న గద్దె రామ్మోహన్ చేతులు ఓడిపోయారు. అయితే ఇక్కడ సరైన అభ్యర్థిని దించితే కానీ గద్దె రామ్మోహన్ కు చెక్ చెప్పలేమని భావిస్తున్నారు జగన్. అందుకే పార్టీలో కొత్త నేతను తెచ్చి బాధ్యతలు అప్పగించాలని చూస్తున్నారు. మాజీ ఎంపీ కేశినేని నాని కుమార్తె శ్వేతకు ఇక్కడ టికెట్ ఇవ్వాలని భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం నానితో పాటు ఆయన కుమార్తె క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల నాని వ్యవహార శైలి చూస్తుంటే ఆయన తిరిగి రాజకీయాల్లోకి రావడం ఖాయమని తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయన కుమార్తె శ్వేతతో వైసిపి నేతలు టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం. 2021 మున్సిపల్ ఎన్నికల సమయంలో శ్వేత టిడిపి మేయర్ అభ్యర్థిగా బరిలో దిగారు. కానీ టిడిపిలో ఉన్న విభేదాలతో ఆమెకు మేయర్ పదవి రాకుండా పోయింది. కార్పొరేటర్ గా గెలిచిన ఆమె తండ్రి తో పాటే టిడిపికి గుడ్ బై చెప్పారు.2014, 2019 ఎన్నికల్లో కేశినేని నాని విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అయితే 2024 ఎన్నికలకు ముందు అనూహ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తీవ్ర మనస్తాపంతో రాజకీయాలనుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. అయితే ఇటీవల సోదరుడు, విజయవాడ ఎంపీ కేసినేని చిన్నితో ఆయనకు వివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో కేశినేని నాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే జగన్మోహన్ రెడ్డి నుంచి ఇప్పటికే సమాచారం వచ్చిందని.. పార్టీలోకి వస్తే శ్వేతకు విజయవాడ తూర్పు నియోజకవర్గ బాధ్యతలు అప్పగిస్తానని జగన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే కేశినేని నాని మనస్సు బిజెపి వైపు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఏకంగా శ్వేత కోసం దేవినేని అవినాష్ ను తప్పించేందుకు జగన్ నిర్ణయించుకోవడం విశేషం. అయితే బిజెపి కంటే వైసీపీలోకి వెళ్తే ఇప్పుడు ప్రాధాన్యం దక్కుతుందని కేసినేని ఫ్యామిలీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే కేశినేని ఫ్యామిలీ ఇవ్వడం ద్వారా.. విజయవాడలో పట్టు పెంచుకోవాలని జగన్ భావిస్తున్నారు. మరి అది ఎంతవరకు వర్క్ అవుట్ అవుతుందో చూడాలి.

# కొత్త చరిత్ర సృష్టిస్తున్న భారత్

ఒకప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న భారత్ ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక రంగంలో తనదైన ముద్ర వేస్తోంది. 140 కోట్లకు పైగా జనాభాతో అపారమైన మానవ వనరులతో బలమైన దేశీయ డిమాండ్‌తో ఇండియా దూసుకుపోతుంది. తాజాగా ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి కొత్త చరిత్ర సృష్టించింది. ఈ క్రమంలో జపాన్‌ను అధిగమించడం ఒక ముఖ్యమైన మైలురాయి. కేవలం రెండున్నర నుంచి మూడేళ్లలో జర్మనీని కూడా దాటి మూడో స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.భారత్ ఈ స్థాయికి చేరుకోవడానికి అనేక కారణాలు దోహదపడ్డాయనే చెప్పాలి. నీతి ఆయోగ్ సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం ఇటీవల నీతి ఆయోగ్ సమావేశంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి గణాంకాలను తెలుపుతూ.. భారతదేశం 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని స్పష్టం చేశారు. బలమైన దేశీయ వినియోగం భారతదేశంలో భారీ జనాభా ఉండడం వల్ల దేశీయంగా వస్తువులు, సేవల వినియోగం గణనీయంగా పెరిగింది. ఇది ఆర్థిక వ్యవస్థకు ఒక స్థిరమైన పునాదిని అందించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరుగుదల ఆర్థిక వృద్ధికి దోహదపడింది. మౌలిక సదుపాయాల కల్పన (రోడ్లు, పోర్టులు, విద్యుత్), డిజిటల్ ఇండియా వంటి పథకాలలో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టింది. ఊు, దివాలా కోడ్ వంటి సంస్కరణలు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి. వ్యాపారం చేయడానికి సులువుగా ఉండే వాతావరణాన్ని కల్పించాయి. 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాలు దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాయి. ఐటీ, సాఫ్ట్‌వేర్ సేవలు వంటి వాటిలో భారత్ ఈ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. సేవల రంగం జీడీపీలో సింహభాగాన్ని కలిగి ఉంది. స్థిరమైన వృద్ధిని సాధిస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడానికి తీసుకున్న చర్యలు, ప్రభుత్వ ఆర్థిక విధానాలు స్థిరత్వాన్ని అందించాయి. ఇది పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. చైనా మీద ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని చూస్తున్న ప్రపంచ కంపెనీలు, భారతదేశాన్ని ఒక ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూస్తున్నాయి. ముఖ్యంగా ఆపిల్ వంటి దిగ్గజ కంపెనీలు భారతదేశంలో తమ ఉత్పత్తిని పెంచాలని చూస్తున్నాయి. నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు.. డోనాల్డ్ ట్రంప్ వంటి వారు ఆపిల్ ఫోన్ల తయారీ అమెరికాలోనే జరగాలని డిమాడ్ చేస్తున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారతదేశం ఆపిల్ ఫోన్లను మరింత చౌకగా తయారు చేయగల దేశంగా భారత్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇది భారతదేశానికి పెద్ద సానుకూల అంశం. రెండో విడత అసెట్ మానిటైజేషన్ పైప్‌లైన్‌ను సిద్ధం చేస్తున్నట్లు.. దీనిని ఆగస్టులో ప్రకటిస్తామని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇది ప్రభుత్వానికి మరింత ఆదాయాన్ని సమకూర్చి, పెట్టుబడులకు దోహదపడుతుంది.ప్రస్తుతం ఈ ప్రపంచంలో టాప్ త్రీ ఆర్థిక వ్యవస్థల్లో అమెరికా, చైనా, జర్మనీ ఉన్నాయి. 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ప్రధాని మోదీ చెబుతూ వస్తున్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాలను వివరించారు. ఈ లక్ష్యాలను చేరుకోవడానికి తయారీ రంగం, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల అభివృద్ధి, పరిశోధన అభివృద్ధి వంటి రంగాలపై మరింత దృష్టి పెట్టడం అవసరం.భారతదేశం కేవలం ఆర్థికంగానే కాకుండా ప్రపంచ వేదికపై తన ప్రభావాన్ని కూడా పెంచుకుంటోంది. 'విశ్వగురు'గా మారాలన్న లక్ష్యం, ఆర్థిక బలోపేతంతో మరింత సాధ్యమవుతుంది. అంతర్జాతీయంగా ప్రతికూలతలు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ సాఫీగా ముందుకు సాగుతోంది. బలమైన సూక్ష్మ ఆర్థిక వనరులు, ఆర్థిక విధానాల్లో స్థిరత్వం ఇందుకు దోహదపడుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, కమోడిటీ ధరల పెరుగుదల, భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావంతో ఫైనాన్షియల్ మార్కెట్లలో హెచ్చుతగ్గులు మొదలైన సవాళ్లను ఎదుర్కొంటోంది. 2031 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 7 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ భారత ఆర్థిక వ్యవస్థ కోసం ఒక నివేదికను విడుదల చేసింది. ఈ కాలంలో దేశ జిడిపి వార్షిక వృద్ధి రేటు 6.7 శాతానికి తగ్గుతుంది. 2025 ఆర్థిక సంవత్సరం నుండి 2031 ఆర్థిక సంవత్సరం వరకు వార్షిక జీడీపీ కోవిడ్ మహమ్మారికి ముందు దశాబ్దంలో (10 సంవత్సరాలు) సగటు వృద్ధి రేటు 6.6 శాతంగా ఉంటుందని కూడా పేర్కొంది. ప్రపంచ పరిస్థితులలో ఏదైనా పెరుగుదల, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత సరఫరా గొలుసులో అంతరాయం కలిగించవచ్చు దేశాల మధ్య వాణిజ్యంలో అంతరాయం ఏర్పడవచ్చు. ముడి చమురు ధరలు పెరగవచ్చు.ప్రపంచ సమస్యలు దేశ ద్రవ్యోల్బణం రేటును ప్రభావితం చేయవచ్చు. ఇన్‌పుట్ ఖర్చులు పెరగవచ్చుఆర్థిక లోటును తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల ప్రభావం అభివృద్ధిపై కూడా కనిపించాలి.నివేదికలో, వాతావరణ పరిస్థితులు, భౌగోళిక-రాజకీయ అనిశ్చితులు వృద్ధి, ద్రవ్యోల్బణానికి ప్రధాన ప్రమాదాలుగా పరిగణించబడ్డాయి.

# ప్రభాకర్‌రావుకు షాక్ ఇచ్చిన అమెరికా


హైదరాబాద్ మే 27, తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు అమెరికాలో ఊహించని షాక్ తగిలింది. రాజకీయ శరణార్థిగా గుర్తించాలని 2024, నవంబర్ 29న ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తనపై రాజకీయ కక్షతో కేసు నమోదు చేసిందని, తనకు ఆశ్రయం కల్పించాలని ప్రభాకర్‌రావు వాదించినప్పటికీ, అమెరికా అధికారులు ఈ అభ్యర్థనను నిరాకరించారు. ఈ నిర్ణయంతో, అమెరికాలో చట్టబద్ధంగా నివసించే అవకాశాన్ని కోల్పోయిన ప్రభాకర్‌రావు, డిపోర్టేషన్ భయంతో ఉన్నారు. ఆయన పాస్‌పోర్టును భారత ప్రభుత్వం రద్దు చేయడంతో, అమెరికాలో ఆయన చట్టవిరుద్ధ స్థితిలో ఉన్నారు.తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో 2018?2023 మధ్య జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనం సృష్టించింది. ప్రభాకర్ రావు నేతృత్వంలోని ఎస్ఐబీ, విపక్ష నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, ఉన్నతాధికారులు, న్యాయమూర్తుల ఫోన్ కాల్‌లను అనధికారికంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కార్యకలాపాలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు కల్పించేందుకు జరిగినట్లు తెలంగాణ పోలీసులు ఆరోపిస్తున్నారు. 2023 డిసెంబర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత, ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో సేకరించిన డేటాను నాశనం చేసేందుకు 42 హార్డ్ డ్రైవ్‌లను ధ్వంసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో డీఎస్పీ డి. ప్రణీత్ రావు, అదనపు ఎస్పీలు ఎన్. భుజంగ రావు, ఎం. తిరుపతన్న, మాజీ డీసీపీ పి.రాధాకిషన్ రావు, ఒక మీడియా ఎగ్జిక్యూటివ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.2024 మార్చి 11న అమెరికాకు పారిపోయినట్లు పోలీసులు నమ్ముతున్నారు. ఆయనపై ఇంటర్‌పోల్ 2024 మార్చి 10న రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది, దీని అమలును అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఏజెన్సీ వేగవంతం చేస్తోంది. తెలంగాణ పోలీసులు అమెరికా ఎంబసీ సహాయంతో ఆయన డిపోర్టేషన్ కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రభాకర్ రావు పాస్‌పోర్టు రద్దు కావడంతో, ఆయన అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉన్నారని, ఇది డిపోర్టేషన్ ప్రక్రియను సులభతరం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు. అమెరికా అధికారులకు తెలంగాణ పోలీసులు ఈ కేసు వివరాలతో కూడిన నివేదికను సమర్పించారు, దీనిలో ఆయనపై ఉన్న ఆరోపణలు, ఆధారాలు వివరించారు.ప్రభాకర్ రావు 2025 జూన్ 20 నాటికి నాంపల్లి కోర్టులో హాజరు కావాలని తెలంగాణ కోర్టు ఆదేశించింది. ఒకవేళ ఆయన హాజరు కాకపోతే, ఆయనను ప్రకటిత నేరస్థుడిగా పరిగణించే అవకాశం ఉంది, దీని ఫలితంగా ఆయన ఆస్తులను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. ఈ హెచ్చరికను ఆయన ఇంటి తలుపుపై అతికించినట్లు పోలీసులు తెలిపారు. గతంలో, ప్రభాకర్ రావు తెలంగాణ హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ కోసం దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది, దీని తర్వాత ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన అరెస్టు అనివార్యమని ప్రభుత్వ న్యాయవాదులు వాదించారు, ఎందుకంటే ఆయన విచారణ ఈ కేసు లోతులను వెలికితీసేందుకు కీలకం.తెలంగాణలో రాజకీయంగా సున్నితమైన అంశంగా మారింది, ఎందుకంటే ఇది మాజీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగ ఆరోపణలను లేవనెత్తింది. ప్రభాకర్ రావు తనపై రాజకీయ కక్షతో కేసు నమోదైందని వాదిస్తున్నప్పటికీ, పోలీసులు ఆయన నేతృత్వంలో జరిగిన అక్రమ సర్వైలెన్స్‌కు సంబంధించిన ఆధారాలను సేకరించారు. ఈ కేసులో అరెస్టయిన ఇతర అధికారుల వాంగ్మూలాలు ప్రభాకర్ రావు ప్రమేయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అమెరికా ఆశ్రయ దరఖాస్తు తిరస్కరణ, పాస్‌పోర్టు రద్దు ఆయన ఎదుర్కొంటున్న చట్టపరమైన ఒత్తిడిని మరింత పెంచాయి. అంతర్జాతీయ సహకారంతో ఆయనను భారత్‌కు తీసుకురావడం విజయవంతమైతే, ఈ కేసు తెలంగాణ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపవచ్చు.

# పోలీస్ స్టేషన్ సమీపంలో మహిళ దారుణ హత్య



రాజన్న జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అతి సమీపంలో మల్లవ్వ అనే మహిళను ఈరోజు అతి కిరాతకంగా హత్య చేశారు. చందుర్తి మండలానికి చెందిన బొల్లు మల్లవ్వ,(60)అనే మహిళ పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ప్రధాన రహదారిపై అతి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయి నట్టు తెలిసింది, భూ తగాదాలే ఈ హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# టాటా మ్యాజిక్ వాహనం బోల్తా..ఆరుగురికి గాయాలు



దెందులూరు జాతీయ రహదారిలో దెందులూరు హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద టాటా మ్యాజిక్ వాహనాన్ని కంటైనర్ ఢీకొనడంతోఆ వాహనం బోల్తా పడి ఆరుగురు గాయాల పాలైన ఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వాహనంలో పదిమంది ప్రయాణిస్తూ ఉండగా వారిలో ఆరుగురు గాయాల పాలయ్యారు వాహనంలో ప్రయాణిస్తున్న వారంతా ఒకే కుటుంబానికి చెందినవారు. 108 సిబ్బంది క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స కోసం దెందులూరు పిహెచ్ సి కి తరలించారు.

# ఫీజు రీ ఎంబర్స్ మెంట్ పై సర్వే

విజయవాడ, మే 28, ఏపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులపై సర్వే చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్యార్థులు తమ ఫీజు చెల్లింపు రసీదులు సమర్పించాల్సి ఉంటుంది. గతంలో ఫీజు చెల్లిస్తే ఆ డబ్బులు విద్యార్థి లేదా తల్లి జాయింట్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపుపై సర్వే ప్రారంభించింది. కాలేజీల్లో ఫీజు బకాయిలు చెల్లించిన వారు, చెల్లించని వారు తప్పనిసరిగా గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ థంబ్ వేయాల్సి ఉంటుంది. ఫీజు చెల్లిస్తే ఆ రసీదులను సచివాలయాల్లో సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.2023-24 విద్యాసంవత్సరంలో ఒక టర్మ్ ఫీజు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలిన టర్మ్ల ఫీజులు విడుదల చేయాల్సి ఉంది. ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తుంది. 2023-24 విద్యాసంవత్సరం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది.విద్యార్థుల బకాయిల సమస్యను పరిష్కరించేందుకు....గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తుంది. 2023-24 విద్యా సంవత్సరానికి కాలేజీలకు ఫీజు చెల్లించిన వారికి నగదు తిరిగి అందించేందుకు సర్వే చేపట్టింది.గతంలో విద్యార్థులు కాలేజీలకు ఫీజు చెల్లించినప్పటికీ తమకు ఎటువంటి రీయింబర్స్మెంట్ రాలేదని వాపోతున్నారు.

# సౌత్ కు పెద్ద దిక్కుగా పవన్



న్యూఢిల్లీ, మే 27, (న్యూస్ పల్స్) ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. జాతీయస్థాయిలో సైతం పవన్ ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారు. ఇదంతా 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏకపక్ష గెలుపుతోనే సాధ్యమైంది. తాను గెలవడమే కాకుండా టిడిపి కూటమిని అధికారంలోకి తెచ్చారు పవన్. బిజెపిని టిడిపి తో జత కలిపారు. ఆ మూడు పార్టీల ఎంపీల బలంతో కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. సహజంగానే ఇది పవన్ కు మైలేజ్ ఇచ్చే అంశం కావడంతో.. ఆయన ప్రాధాన్యం పెరుగుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పవన్ కళ్యాణ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఎనలేని గౌరవం ఇస్తున్నారు. ఏకంగా పవన్ కళ్యాణ్ ను భోజనానికి పిలిచారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మరోవైపు జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి.. ఏకాభిప్రాయ సాధనకు కూడా పవన్ కళ్యాణ్ ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రయోగించడం విశేషం. క్రమేపి పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోడీకి రైట్ హ్యాండ్ గా మారిపోయారని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.2024 ఎన్నికలకు ముందు జనసేన ఒక చిన్న ప్రాంతీయ పార్టీ. అంతకుముందు ఎన్నికల్లో ఒకే చోట గెలిచింది. రెండు చోట్ల పోటీ చేసిన పవన్ కళ్యాణ్ ఓడిపోయారు. అప్పటినుంచి పవన్ కళ్యాణ్ను నాయకుడిగా కూడా చూసేవారు కాదు ప్రత్యర్థులు. ఆపై జాతీయస్థాయిలో బిజెపి పెద్దలు లైట్ తీసుకున్నారు. కానీ 2024 ఎన్నికల్లో పవన్ మానియా పనిచేసింది. పవన్ కళ్యాణ్ కీ రోల్ ప్లే చేశారు. ఏపీలో టీడీపీ కూటమి, జాతీయస్థాయిలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. అప్పటినుంచి పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత పెరుగుతూ వచ్చింది. సనాతన ధర్మ పరిరక్షణ వంటి విషయంలో పవన్ దూకుడు వెనుక బిజెపి పెద్దలు ఉన్నారు అన్నది ఒక అనుమానం. పైగా హిందుత్వ వాదాన్ని బలంగా వినిపిస్తుండడంతో పవన్ కళ్యాణ్ ను ఒక తురుపు ముక్కగా వాడుకోవడం ప్రారంభించారు బిజెపి పెద్దలు. 2024 ఎన్నికల తరువాత.. చాలా రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో కూడా పవన్ కళ్యాణ్ బిజెపి తరపున ప్రచారం చేశారు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు పాటుపడ్డారు. దీంతో బీజేపీ నేతలు పవన్ కళ్యాణ్ విషయంలో ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారు.ముఖ్యంగా ప్రధాని మోదీపవన్ కళ్యాణ్ విషయంలో చూపే అభిమానం చాలా సందర్భాల్లో బయటపడింది. వాస్తవానికి 2024 ఎన్నికలకు ముందే బిజెపితో దోస్తీ కట్టారు పవన్ కళ్యాణ్. కానీ ఎన్నడూ ప్రధాని మోదీని కలిసి ప్రయత్నం చేయలేదు. అయితే ఆ ఇద్దరి నేతల మధ్య బంధం ప్రమాణ స్వీకార సమయంలో బయటపడింది. ప్రధాని మోదీ పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి తో కలిసి ప్రజలకు అభివాదం చేశారు. మరోసారి నీతి ఆయోగ్ సమావేశంలో.. పవన్ కాదు గన్ అంటూ ఆకాశానికి ఎత్తేశారు. మొన్నటికి మొన్న అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు హాజరయ్యారు ప్రధాని మోదీ. ఆ సమయంలో పవన్ ప్రసంగానికి ఫిదా అయ్యారు. ప్రసంగం తర్వాత ప్రత్యేకంగా పిలిచి అభినందించారు. సరదాగా చాక్లెట్ ను అందించి నవ్వులు పంచారు.ఎన్డీఏ పక్ష ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రి సమావేశం ఢిల్లీలో జరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో ఎన్డీఏ పక్షాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు సమావేశానికి హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు గృహప్రవేశం ఉండడంతో.. కేవలం పవన్ కళ్యాణ్ మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశంలో పవన్ కు ప్రధాని అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. తనతో కలిసి భోజనానికి ఆహ్వానించారు. పవన్ తో పాటు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే, అజిత్ పవర్లను ప్రధాని ఆహ్వానించడంతో వారు.. హాజరయ్యారు. మరోవైపు పవన్ తన ఎక్స్ ఖాతాలో నిజమైన హీరోతో కలిసి భోజనం చేశారంటూ ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానిని నిజమైన హీరో గా పోల్చడంతో.. పవన్ కళ్యాణ్ జాతీయస్థాయిలో కూడా ఆకర్షించగలుగుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ప్రధాని మోడీకి కుడి భుజంగా మారిపోయారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జైల్లో ఖైదీలు... భార్యలతో పిక్నిక్...

జైపూర, మే 27, (న్యూస్ పల్స్)రాజస్థాన్‌లోని జైపూర్ సెంట్రల్ జైలులోని రఫిక్ బక్రి, భన్వర్ లాల్, అంకిత్ బన్సాల్, కరణ్ గుప్తా అనే ఐదుగురు ఖైదీలు రెగ్యులర్‌గా జరిగే హాస్పిటల్ విజిట్ పేరుతో పిక్నిక్ వెళ్లారు. బ్రేక్ టైంలో వాళ్లు హోటళ్లకు సైతం వెళ్లారు. భార్యలు, గర్ల్‌ఫ్రెండ్స్‌తో చెట్టాపట్టాల్ వేసుకుని పోహా బ్రేక్ ఫాస్ట్ కూడా చేశారు. ఎస్ఎంఎస్ ఆస్పత్రికి వెళ్లేందుకు మెడికల్ చెకప్ అప్రూవల్ తీసుకున్న ఆ నలుగురు ఆ తర్వాత జైలు అధికారులతో కుమ్మక్కై సిటీ అంతా చక్కర్లు కొట్టారు. సాయంత్రం 5.30 నిమిషాల వరకు ఖైదీల్లో ఒక్కరు కూడా జైలుకు తిరిగి రాలేదు. కేవలం ఒకే ఒక్క ఖైదీ మాత్రమే చెప్పినట్లు జైలుకు వచ్చాడు. ఇలా కొన్ని గంటలు బయట స్వేచ్ఛగా తిరిగేందుకు సదరు ఖైదీలు కానిస్టేబుళ్లకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున లంచం కూడా ఇచ్చినట్లు వెలుగులోకి వచ్చింది.దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఐదుగురు కానిస్టేబుళ్లు, నలుగురు ఖైదీలు, నలుగురు బంధువులు సహా మొత్తం 13 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిలో రఫిక్ భార్య నార్కోటిక్స్ మత్తు పదార్థాలతో పోలీసులకు అడ్డంగా దొరికింది. ఎన్డీపీఎస్ చట్టం కింద ఆమెపై కేసు బుక్ చేశారు. అంకిత్, కరణ్ ఎయిర్‌పోర్టు వద్ద ఉన్న ఓ హోటల్‌లో దొరికారు. వాళ్లు బ్రేక్‌ఫాస్ట్‌గా పోహా తీసుకున్నారు. అంకిత్ గర్ల్‌ఫ్రెండ్ హోటల్‌లో రూమ్ బుక్ చేసినట్లు సమాచారం. హోటల్ వద్ద కరణ్ బంధువు మరొకరు 45 వేల నగదుతో దొరికాడు. అనేక మంది ఖైదీల ఐడీ కార్డులు అతడి వద్ద గుర్తించారు.ఖైదీల పిక్‌నిక్‌కు రూ.25 వేలు ఖర్చయ్యాయని, ఓ మధ్యవర్తి వారికి కావల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీనియర్ అధికారి తెలిపారు. జైలు లోపల నుండే ఓ దోపిడీ దొంగ ఈ వ్యవహారానికి పథకం పన్నినట్లు జైలు వర్గాలు తెలిపాయి. జైపూర్ సెంట్రల్ జైలులో ఖైదీలు దొంగచాటుగా ఫోన్లు వాడుతున్నారని, ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సహా పలువురు వీఐపీలకు జైల నుంచి 200కిపైగా ఫోన్ కాల్స్ చేసి, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. సవాయి మాన్ సింగ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, జైపూర్ సెంట్రల్ జైలులో అవకతవకపై దర్యాప్తు, సోదాలు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

# వ్యూహామా... వ్యూహాత్మకమా...

హైదరాబాద్, మే 27, కవిత లేఖ లీక్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో కవిత తన తండ్రి కేసీఆర్‌ను బీజేపీపై మృదువైన వైఖరి, పార్టీ నాయకులకు అందుబాటులో లేకపోవడం, కీలక అంశాలపై నిశ్శబ్దం వంటి విషయాలపై విమర్శించారు. ఈ లేఖ బహిర్గతం కావడంతో బీఆర్ఎస్‌లో అసంతృప్తి, ఖండనలు, అనుమానాలు ఊపందుకున్నాయి.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో అంతర్గత సంక్షోభం తీవ్రమవుతున్న తరుణంలో, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ మౌన వ్యూహాన్ని అవలంబిస్తున్నారు. కవిత లేఖ లీక్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో కవిత తన తండ్రి కేసీఆర్‌ను బీజేపీపై మృదువైన వైఖరి, పార్టీ నాయకులకు అందుబాటులో లేకపోవడం, కీలక అంశాలపై నిశ్శబ్దం వంటి విషయాలపై విమర్శించారు. ఈ లేఖ బహిర్గతం కావడంతో బీఆర్ఎస్‌లో అసంతృప్తి, ఖండనలు, అనుమానాలు ఊపందుకున్నాయి. కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండగా, ఆమెకు వ్యతిరేకంగా కూడా విశ్లేషణలు వస్తున్నాయి. ఈ సందర్భంలో కేసీఆర్ కామ్ అవడం పార్టీ భవిష్యత్తుపై సందేహాలను రేకెత్తిస్తోందిమే 2, 2025న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్‌కు రాసిన ఆరు పేజీల లేఖ ఇటీవల బహిర్గతమై తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఈ లేఖలో కవిత, ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ వెండి జూబిలీ సభలో కేసీఆర్ ప్రసంగం "పంచ్" లేకుండా ఉందని, బీజేపీపై కేవలం రెండు నిమిషాలు మాత్రమే విమర్శించారని, ఇది పార్టీ బీజేపీతో జట్టు కడతుందనే అనుమానాలకు దారితీసిందని పేర్కొన్నారు. అలాగే, 42% బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ బిల్లు, ఉర్దూ భాషను ప్రస్తావించకపోవడం వంటి అంశాలపై కేసీఆర్ నిశ్శబ్దం వహించారని విమర్శించారు. పార్టీ నాయకులు, క్యాడర్‌కు కేసీఆర్ అందుబాటులో లేరని, ఇది పార్టీలో అసంతృప్తిని పెంచుతోందని కూడా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లేఖ బీఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలను బహిర్గతం చేసింది. ఆమె విమర్శలు కేవలం వ్యక్తిగత అభిప్రాయాలు కాక, పార్టీ క్యాడర్, నాయకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ లేఖ లీక్ కావడం వెనుక "పార్టీలోని కొందరు రహస్య శత్రువులు" ఉన్నారని కవిత ఆరోపించడం బీఆర్ఎస్‌లో ఖండనలు, అనుమానాల సంస్కృతిని సూచిస్తుంది. ఈ ఘటన పార్టీలో నాయకత్వ సంక్షోభం, వారసత్వ రాజకీయాలపై చర్చను రేకెత్తించిందికేసీఆర్ రాజకీయ జీవితంలో మౌనం ఒక వ్యూహాత్మక ఆయుధంగా ఉంది. గతంలో ప్రభుత్వ వ్యవహారాల్లో సమస్యలు తలెత్తినప్పుడు, ఆయన మౌనంగా ఉండి, సమయం గడిచిన తర్వాత నిర్ణయం తీసుకుని, అందరూ దాన్ని అంగీకరించేలా చేశారు. అయితే, ప్రస్తుతం బీఆర్ఎస్‌లోని అంతర్గత సంక్షోభం, కవిత లేఖ వివాదంలో ఈ మౌనం పనిచేస్తుందా అన్నది ప్రశ్న. కేసీఆర్ ఈ విషయంలో బహిరంగంగా స్పందించలేదు, పార్టీ నాయకులైన కేటీఆర్, హరీశ్‌రావులను కూడా స్పందించవద్దని సూచించినట్లు తెలుస్తోంది. కవితను కలిసి మాట్లాడే విషయంలోనూ ఆయన తటపటాయిస్తున్నారని సమాచారం. కవిత విషయంలో కేసీఆర్ "వేచి చూద్దాం" వైఖరిని అవలంబిస్తే, అది పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉంది. ఈ మౌనం బీఆర్ఎస్‌ను మరింత బలహీనపరచవచ్చని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.కవిత లేఖలో బీజేపీపై కేసీఆర్ మృదు వైఖరిని విమర్శించడం, ఆమె ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆరు నెలలు తీహార్ జైలులో గడపడానికి బీజేపీని బాధ్యులను చేయడం గమనార్హం. ఆమె ఈ లేఖను పార్టీ క్యాడర్, ప్రజల ఫీడ్‌బ్యాక్‌గా వర్ణించినప్పటికీ, దీని లీక్ వెనుక పార్టీలోని కొందరు "రహస్య శత్రువులు" ఉన్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో కవితకు మద్దతుగా కొందరు ప్రచారం చేస్తుండగా, మరికొందరు ఆమెకు కేసీఆర్ కుమార్తెగా తప్ప సొంత గుర్తింపు లేదని, ఆమె సొంత పార్టీ పెడితే కార్పొరేటర్‌గా కూడా గెలవలేరని విమర్శిస్తున్నారు. కవిత లేఖ వెనుక ఆమె ఉద్దేశం పార్టీలో సంస్కరణలు తీసుకురావడమా లేక నాయకత్వంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడమా అన్నది స్పష్టంగా తెలియదు. ఆమె "కేసీఆర్ నాయకత్వమే బీఆర్ఎస్‌కు ఏకైక ప్రత్యామ్నాయం" అని పేర్కొనడం ద్వారా తన విధేయతను చాటినప్పటికీ, లేఖ లీక్ వివాదం ఆమె రాజకీయ భవిష్యత్తుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. కొందరు ఆమె సొంత పార్టీ స్థాపించవచ్చని, మరికొందరు ఆమెపై పార్టీ నుండి సస్పెన్షన్ విధించే అవకాశం ఉందని ఊహాగానాలు వ్యక్తం చేస్తున్నారు.బీఆర్ఎస్ ఇప్పటికే రాజకీయంగా బలహీనమైన స్థితిలో ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంట్ ఎన్నికల్లో సగం సీట్లలో డిపాజిట్ కోల్పోవడం ద్వారా పార్టీ గత వైభవాన్ని కోల్పోయింది. ఈ తరుణంలో కవిత లేఖ వివాదం పార్టీలోని అంతర్గత విభేదాలను మరింత బహిర్గతం చేసింది. కేటీఆర్‌ను పార్టీ వారసుడిగా సిద్ధం చేస్తున్నట్లు ఊహాగానాలు ఉన్నాయి. ఈ క్రమంలో కవిత సొంత పార్టీ పెడితే, అది బీఆర్ఎస్‌కు మరింత నష్టం కలిగించవచ్చు. ఆమె రాజకీయ ప్రభావం సీమితంగా ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ క్యాడర్‌లో ఆమెకు కొంత మద్దతు ఉంది. ఈ విభేదాలు పార్టీని మరింత బలహీనపరిచి, కాంగ్రెస్, బీజేపీలకు ప్రయోజనం చేకూర్చవచ్చు. కేసీఆర్‌కు కుటుంబం, పార్టీ మధ్య సమతుల్యత సాధించడం ఒక పెద్ద సవాలుగా మారింది. ఆయన మౌన వ్యూహం ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో విఫలమైతే, బీఆర్ఎస్ మరింత పతనం దిశగా సాగవచ్చు

## కేబినెట్ విస్తరణకు ముహూర్తం

హైదరాబాద్, మే 27 తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ మళ్లీ తెరపైకి వచ్చింది. ముఖ?యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే బస చేయడంతో మంత్రి వర్గ విస్తరణ కోసమేనని జోరుగా ప్రచారం జరుగుతోంది. నీతి ఆయోగ్ భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ పెద్దలతో భేటీ అయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో కలిసి పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జితో చర్చించారు. ఆదివారం రాత్రి సమావేశంలో ఓ నిర్ణయానికి రాలేకపోవడంతో సోమవారం కూడా సీఎం ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది.తెలంగాణ మంత్రి వర్గంలోకి కొత్తగా ఎంతమందికి అవకాశం కల్పించాలనే విషయంలో పార్టీలో చర్చ కొనసాగుతోంది. మంత్రి వర్గ రేసులో మహబూబ్ నగర్ నుంచి శ్రీహరి, నిజామాబాద్ జిల్లా నుంచి పి. సుదర్శన్ రెడ్డి, నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలూనాయక్, రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, కరీంనగర్ జిల్లా నుంచి ఆదిశ్రీనివాస్, మైనారిటీ కోటాలో షబ్బీర్ అలీ, ఆమేర్ అలీఖాన్ వంటి వారు పోటీ పడుతున్నారు. వీరిలో నలుగురికి మాత్రమే చోటు దక్కే అవకాశం ఉంది.మహిళా కోటాలో ఎమ్మెల్సీ విజయశాంతి పేరు కూడా కొత్తగా తెరపైకి వచ్చింది. సామాజిక వర్గాల వారీగా చూస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెలమలలో ప్రేమ్ సాగర్ రావు, ఎస్సీలలో గడ్డం వివేక్, ఎస్టీలలో బాలూనాయక్, శంకర్ నాయక్, ఓబీసీ నుంచి వాకాటి శ్రీహరి, విజయశాంతిల పేర్లు ఉన్నాయి. మైనారిటీ కోటాలో షబ్బీర్ అలీ, ఆమేర్ అలీఖాన్, ఫహీమ్ ఖురేషీల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే ఒక్కో వర్గం నుంచి ఒక్కరికి మాత్రమే అవకాశం దక్కుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయిఇక హైకమాండ్ పిలుపుతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తదితర తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ వెళ్లారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చలు జరిపారు. అయితే ఈ చర్చల్లో మంత్రివర్గ విస్తరణపై చర్చలు కొలిక్కి రాగా.. పిసిసి కార్యవర్గ కూర్పు పై మాత్రం ఇంకా స్పష్టత రానట్టు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్యేల నుంచి వచ్చిన వినతులను సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిశీలించిన అధిష్టానం సామాజికవర్గం, జిల్లాల వారీగా పేర్లను ఎంపిక చేసినట్టు సమాచారం. అయితే ఈ జాబితాను ఇవాళ మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనాయకులు ఖర్గే, రాహల్, కేసి వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సమావేశం తర్వాత మంత్రివర్గంలోని పేర్లను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.కేబినెట్ విస్తరణ కొలిక్కి వచ్చినా పిసిసి కార్యవర్గంపై మాత్రం ఇంకా చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. పీసీసీ కార్యవర్గ కూర్పులో సామాజిక సమీకరణాలకు కాంగ్రెస్ పెద్దపీట వేసున్నట్టు తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సుమారు 70 శాతం అవకాశం కల్పించనున్న కాంగ్రెస్ వర్గాలు చర్చ జరుగుతోంది.

# పార్టీకి తలనొప్పిగా మారిన లాలు కొడుకు

పాట్నా, మే 27, (న్యూస్ పల్స్) ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీ నుంచి అలాగే కుటుంబం నుంచి కూడా బహిష్కరించారు. ఆయనపై ఇంత కఠిన నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. నిజానికి, తేజ్ ప్రతాప్ యాదవ్ తన ప్రత్యేకమైన వేశధారణ, పూజా ఆచారాలు, వివాదాస్పద వ్యాఖ్యలపై బిహార్ మీడియాలో తరచు నిలుస్తుంటారు. కొంతకాలం క్రితం ఈ సంవత్సరం హోలీ రోజున, తేజ్ ప్రతాప్ యాదవ్ తన బాడీగార్డ్‌ను హోలీ మిలన్ సందర్భంగా యూనిఫాంలో డ్యాన్స్ చేయమని ఆదేశించడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ అంశం బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది.ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సీనియర్ సహాయకుడు జగదానంద్ సింగ్‌తో తేజ్ ప్రతాప్‌కు విభేదాలు ఉన్నట్లు సమాచారం. నిజానికి నాలుగు సంవత్సరాల క్రితం తేజ్ ప్రతాప్ యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ ప్రముఖ నాయకుడు, బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు జగదానంద్ సింగ్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. జగన్నాథ్ సింగ్ కు వ్యతిరేకంగా ఆయన బహిరంగంగా తన స్వరాన్ని పెంచడమే కాకుండా, జగదానంద్ సింగ్ తో ఆయనకున్న శత్రుత్వం ఆర్జేడీ అగ్ర నాయకత్వాన్ని కూడా చేరేంతగా పెరిగింది. తేజ్ ప్రతాప్ యాదవ్ మద్దతుదారుడు ఆకాశ్ యాదవ్‌ను జగదానంద్ సింగ్ విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించి, గగన్ యాదవ్‌ను విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేసినప్పుడు వాస్తవానికి ఈ మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. గగన్ యాదవ్‌ను తేజస్వి యాదవ్ మద్దతుదారుగా పరిగణించేవారు.రెండేళ్ల క్రితం బీహార్‌లో మహా కూటమి ప్రభుత్వం ఉన్నప్పుడు, తేజ్ ప్రతాప్ యాదవ్ పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు అతను నరేంద్ర మోదీని దేశద్రోహి అని విమర్శించారు. ప్రతిపక్ష ఇండియా అలయన్స్ నాయకులను ప్రధాని మోదీ అహంకారి అని విమర్శించినప్పుడు ఆయన కౌంటర్‌గా ఆ వ్యాఖ్య చేశాడు. ఈ విషయంపై తేజ్ ప్రతాప్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆయన ఒక దేశద్రోహి అని అన్నారు. అప్పుడు బిజెపి తేజ్ ప్రతాప్ యాదవ్‌కు వ్యతిరేకంగా గట్టి నిరసనలు తెలిపింది.2017లో తేజ్ ప్రతాప్ యాదవ్ ప్రధాని మోదీ గురించి అలాంటి ప్రకటన చేయడంపై సర్వత్రా చర్చ జరిగింది. వాస్తవానికి, 2017లో కేంద్ర ప్రభుత్వం ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఉన్న జి ప్లస్ భద్రతను తొలగించింది. దీని కారణంగా మొత్తం రాష్ట్రంలో రాజకీయ వివాదం తలెత్తింది. ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే తేజ్ ప్రతాప్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. లాలూ జీ హత్యకు కుట్ర పన్నడంలో భాగంగానే ఆయనకు భద్రత తొలగించారంటూ తేజ్ ప్రతాప్ ఆరోపించారు.గత సంవత్సరం తేజ్ ప్రతాప్ యాదవ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యే ముఖేష్ రోషన్‌కు షాకిచ్చారు. నిజానికి గత ఏడాది డిసెంబర్ నెలలో తేజ్ ప్రతాప్ యాదవ్, ముఖేష్ రోషన్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అసెంబ్లీ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన ప్రకటనతో ముఖేష్ రోషన్ ఏకంగా మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీ మనల్ని పొలాలు దున్నమని చెబితే, మనం వెళ్లి పొలాలు దున్నుతామని కూడా ఆయన అన్నారు. తేజ్ ప్రతాప్ యాదవ్ డిసెంబర్‌లో మహువా అసెంబ్లీ నియోజకవర్గ పర్యటనకు వెళ్లారు. అక్కడ మీడియా తేజ్ ప్రతాప్ యాదవ్‌ను మహువా నుంచి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా అని అడిగారు. దీని తర్వాత, తేజ్ ప్రతాప్ యాదవ్ తాను గతంలో మహువా నుండి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, కొంత పని చేశానని చెప్పాడు. ఇక్కడి ప్రజలు కోరుకుంటే, నేను కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేసి మళ్ళీ మహువాలో పని చేస్తాను అని ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత ముఖేష్ రోషన్ ఏడుస్తున్న వీడియో వైరల్ అయింది.వివాహమైన కొన్ని నెలలకే తన భార్య ఐశ్వర్య రాయ్ పై విడాకుల పిటిషన్ దాఖలు చేయడం ద్వారా తేజ్ ప్రతాప్ యాదవ్ లాలూ కుటుంబానికి చాలా అసౌకర్య పరిస్థితిని సృష్టించారు. తేజ్ ప్రతాప్ యాదవ్ 2018 మేలో ఐశ్వర్య రాయ్‌ను వివాహం చేసుకున్నారు. వివాహం జరిగిన కొన్ని నెలల తర్వాత అంటే నవంబర్ 2018లో తేజ్ ప్రతాప్ తన భార్య నుండి విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం లాలూ కుటుంబానికి సంబంధించినది కాబట్టి దీనిని మీడియాలో రచ్చ రచ్చ అయింది. ఇలా మొత్తంగా పార్టీతో పాటు కుటుంబానికి కూడా పెద్ద తలనొప్పిగా మారిన తేజ్ ప్రతాప్ యాదవ్‌ను లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు సమాచారం.

# టీపీసీసీలో సామాజిక న్యాయం సాధ్యమా..

హైదరాబాద్, మే 27 తెలంగాణలో కుల గణన ఇటీవలే జరిగింది. ఇది దేశమంతటా అమలు చేయాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రతీ వేదికపైన "జిత్నీ ఆబాదీ, ఉత్నా హక్" (ఎంత జనాభా ఉంటే అంత హక్కు) కల్పించాలని ఆ పార్టీ అగ్రనేత , లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ ప్రవచిస్తున్న విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సర్కార్ తమ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కుల గణన విషయంలో రాకెట్ వేగంతో పని చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపంది. తెలంగాణ మోడల్ అనుసరించి దేశ వ్యాప్తంగా జన గణన సమయంలోనే కుల గణన జరపాలని డిమాండ్ చేసింది. ముందు ససేమిరా అన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన చేస్తామని చెప్పి ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని ముందుకు తెచ్చింది. అయితే ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరో సాహసోపేతమైన నిర్ణయానికి సిద్ధమవుతుందా లేదా అన్న చర్చ సాగుతోంది. టీపీసీసీ కమిటీల నియామకంలో కుల గణనకు అనుగుణంగా కమిటీల కూర్పు ఉంటుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలో ఉన్నారు. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్ చార్జ్ కేసీ వేణుగోపాల్ తో పీసీసీ కమిటీల కూర్పు, మంత్రి వర్గ విస్తరణపై చర్చలు జరుపుతున్నారు. అయితే ఇప్పుడు ఆ కమిటీలు రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు జనభా ప్రాతిపదికన ఉంటుందా , రాష్ట్రంలో కుల గణనకు అనుగుణంగా సామాజిక వర్గాల నేతలకు న్యాయం చేస్తారా లేదా అన్నదే ఇప్పుడు ముందున్న ప్రశ్నతెలంగాణ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు అనేది అప్పటి పరిస్థితులను బట్టి, ఆశావాహులను బట్టి, పార్టీలో అసంతృప్త నేతలను సంతృప్తి పరచాల్సి ఉంటుంది , ఈ కారణాలను బట్టి టీపీసీసీ స్వరూపం తరచూ మారూతూ ఉంటుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు – ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే అత్యంత కీలకమైన పదవి. ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ లేదా కార్యనిర్వాహక అధ్యక్షులు – పార్టీ అధ్యక్షుడికి పార్టీ కార్యక్రమాల్లో సహాయకారిగా ఉండేందుకు ఈ పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తున్నారు. ఇందులో పార్టీ సీనియారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని వర్కింగ్ ప్రసిడెంట్లను పార్టీ నియమిస్తుంది. వైస్ ప్రసిడెంట్స్ లేదా ఉపాధ్యక్షులు – టీపీసీసీలో వర్కింగ్ ప్రసిడంట్స్ తర్వాత కీలక పదవి ఇది. వీరు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అటు పీసీసీ చీఫ్ తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తారు. దాదాపు 10 నుండి 20 మంది వరకు పార్టీ ఉపాధ్యక్షులుగా ఉండే అవకాశం ఉంది. సందర్భానుసారంగా ఈ సంఖ్య మారే అవకాశం ఉంది.పార్టీ జనరల్ సెక్రటరీస్ లేదా ప్రధాన కార్యదర్శులు – పార్టీలో మరో కీలకమైన పదవి ప్రధాన కార్యదర్శి పదవి. వీరు పార్టీలోని అంతర్గత, సంస్థాగత వ్యవహాలను చూస్తారు. ప్రతీ జిల్లా నుంచి ఇద్దరు ప్రధాన కార్యదర్శుల ఉండే అవకాశం ఉంది. ఆ జిల్లాను సమన్వయం చేయడానికి . ఇక హైదరాబాద్, రంగా రెడ్డి నుండి ఎక్కు మంది ప్రధాన కార్యదర్శులు ఉండే అవకాశం ఉంది. దాదాపు 80 మంది ప్రధాన కార్యదర్శులుగా ఉండే అవకాశం ఉంది. పార్టీ సెక్రటరీస్ లేదా కార్యదర్శులు – పార్టీ ఇచ్చే కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో వీరు కీలకంగా పని చేస్తారు. క్షేత్ర స్థాయిలో అటు ప్రజలు, ఇటు పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేస్తారు. పార్టీ తీసుకునే నిర్ణయాలను వీరు అమలు చేస్తారు. దాదాపు 40 మందిని ఈ పదవుల్లో నియమించే అవకాశం ఉందిపార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్ లేదా పార్టీ అధికార ప్రతినిధులు – వీరు పార్టీ తీసుకున్న నిర్ణయాలను, పార్టీ కార్యక్రమాలను, ఆయా అంశాలపై పార్టీ తీసుకునే స్టాండ్ ను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. వీరు దాదాపు ఐదు నుండి పది మంది ఉండే అవకాశం ఉందిపార్టీ క్యాంపెయిన్ కమిటీ లేదా ప్రచార కమిటీ – ఈ కమిటీ పార్టీ కి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను రూపొందించడం, వాటిని అమలు చేయడం ప్రధాన విధి. ఇది ఎన్నికల అవసరాలను బట్టి ప్రచార కమిటీ సభ్యుల సంఖ్య మారుతూ ఉంటుంది.డిసిప్లినరీ యాక్షన్ కమిటీ లేదా క్రమ శిక్షణ కమిటీ – ఇది పార్టీ సభ్యులు, పార్టీ నియమాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే ఆ సభ్యులను విచారిస్తుంది. తప్పని తెలితే తీసుకోవాల్సిన క్రమ శిక్షణ చర్యలను పార్టీ అధ్యక్షునికి సిఫారసు చేస్తుంది. ఇందులో పార్టీలోని సీనియర్లను నియమిస్తారు. దాదాపు 7గురి వరకు అవకాశం కల్పించ వచ్చు.ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ రూపొందించిన దేశ వ్యాప్త కార్యక్రమాలు లేదా ప్రచార కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేసేలా చూస్తుంది. ఏఐసీసీ చేసే సూచనలను, ఆదేశాలను పార్టీలోను, రాష్ట్రంలో పార్టీ తరపున అమలు చేసే కమిటీ. ఏఐసీసీకి, రాష్ట్ర పార్టీకి మధ్య అనుసంధాన కర్తగా ఈ కమిటీ పని చేస్తుంది.రాజకీయ వ్యవహారాల కమిటీ (పొలిటికల్ అఫైర్స్ కమిటీ ) – ఈ కమిటీలో పార్టీ సీనియర్ నేతలు సభ్యులుగా ఉంటారు. వీరు పార్టీకి సంబంధించి రాష్ట్రంలో తీసుకోవాల్సిన రాజకీయ నిర్ణయాలను ఈ కమిటీ తీసుకుంటుంది. అవసరమైన సలహాలు సూచనలను పార్టీకి అందిస్తుంది. ఈ కమిటీలతో పాటు చేరికల కమిటీ, ఎన్నికల సమయంలో పార్టీ మ్యానిఫెస్టో తయారు చేసే కమిటీల వంటి?వి ఉంటాయి. ఇక క్షేత్ర స్థాయిలో జిల్లా కమిటీలు, బ్లాక్, మండల, గ్రామ కమిటీలు ఉంటాయి. కార్మిక, రైతు, విద్యార్థి , యువత, మహిళ, మైనార్టీ వంటి అనుబంధ కమిటీలు ఉంటాయి. ఈ కమిటీల కూర్పు పార్టీ సీనియారిటీ, వారి పని తీరు, కుల సమీకరణలను బట్టి జరుగుతుంది.

## కార్యకర్తలే పార్టీకీ బలం, బలగం: మంత్రి నారా లోకేష్ సోషల్



అమరావతి మే 27 : ప్రభుత్వం ఏర్పడి తర్వాత తొలిసారి టిడిపి మహానాడు నిర్వహిస్తోంది. మంగళవారం కడప శివారు చెర్లోపల్లిలో మహానాడు జరగనుంది. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశిస్తూ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. కార్యకర్తలే పార్టీకీ బలం, బలగమని.. పసుపు జెండా దించకుండా పోరాడే కార్యకర్తలే తనకు స్ఫూర్తి అని లోకేష్ అన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గొప్పదని అన్నారు. పసుపు పండుగ మహానాడుకు అందరికీ ఘన స్వాగతం పలుకుతున్నానంటూ లోకేష్ పేర్కొన్నారు.కాగా, ఇవాళ చెర్లోపల్లిలో జరగనున్న మహానాడుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సభకు పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. ఈ సందర్భంగా మహానాడులో ఆరు అంశాలపై తీర్మానం చేసే అవకాశం ఉంది.

# రెండు ముక్కలుగా గ్రేటర్ హైదరాబాద్

హైదరాబాద్, మే 27 గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను రెండు ముక్కలు చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనివల్ల అభివృద్ధి ఈజీ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం ప్రయత్నాలు మొదలు పెట్టింది. అందులో భాగంగా హైదరాబాద్ మహానగరాన్ని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.అందులో భాగంగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేసేందుకు కసరత్తు మొదలు పెట్టింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధి దాదాపు 625 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్నది. ఇక మిగిలిన మున్సిపాలిటీలను వీలినం చేస్తే జీహెచ్ఎంసీ పరిధి 2వేల చదరపు కిలోమీటర్లకు పెరుగుతుంది. అప్పుడు దేశంలోనే అతిపెద్ద నగరంగా హైదరాబాద్ నిలుస్తుంది. అప్పుడు ఓఆర్ఆర్ వరకు ఉన్న నగరాన్ని ఒక్కటే కార్పొరేషన్ గా ఉంచడమా లేక రెండు భాగాలుగా విభజించడమా అనే విషయంలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అయితే పరిపాలన సౌలభ్యం కోసం రెండు భాగాలుగా చేయడమే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయమై ఢిల్లీ, ముంబై నగరాల విస్తీర్ణం, ఆ కార్పొరేషన్లు పనిచేసే తీరుపై అధ్యయనం చేయడానికి ఒక బృందం అయా నగరాల్లో పర్యటించేందుకు సిద్ధమైంది. కాగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం దాదాపు ఖరారు అయినప్పటికీ మొత్తాన్ని ఒక కార్పొరేషన్ గా ఉంచడమా? లేక రెండుగా విభజించడమా అనేదానిపై చర్చ సాగుతోంది. ఇక మున్సిపాల్ ఎన్నికల కోసం ఓఆర్ఆర్ అవతల ఉన్న మున్సిపాలిటీల్లో డిలిమిటేషన్ (వార్డుల పునర్విభజన) చేమాలని ప్రభుత్వం భావిస్తోంది. దానిలో భాగంగా ఇప్పటికే ఆ ప్రక్రియను మొదలు పెట్టింది. అయితే ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మాత్రం గ్రేటర్ పరిధిలోకి తెచ్చే ఉద్ధేశంతో అక్కడ ఎలాంటి డిలిమిటేషన్ మొదలు పెట్టలేదు. మరోవైపు ఓఆర్ఆర్ పరిధిలో, ఓఆర్ఆర్ బయట ఒకే విధమైన అభివృద్ధి జరగాలనే ఉద్ధేశంతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కు వేర్వేరుగా ఇద్దరు కార్యదర్శులను నియమించారు.గ్రేటర్ ను విస్తరించడంలో భాగంగానే ఇద్దరు సెక్రటరీలను నియమించినట్లు తెలుస్తోంది. ఓఆర్ఆర్ వెంట ఉన్న 51 గ్రామాలను ఓఆర్ఆర్ లోపలి మున్సిపాలిటీల్లో కలుపుతూ గతేడాది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో గ్రేటర్ విస్తరణ తప్పదనే సంకేతాలు ఇచ్చినట్లయింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 158 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో ఓఆర్ఆర్ లోపల 28 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. ఓఆర్ఆర్ కు, ఆర్ఆర్ఆర్ కు మధ్య 18 మున్సిపాలిటీలు వాటి అవతల మొత్తం 130 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే ఢిల్లీని 2012లో పరిపాలన సౌలభ్యం కోసమని నార్త్, సౌత్, ఈస్ట్ అని మూడు భాగాలుగా విభజించి మూడు కార్పొరేషన్లుగా ప్రటించారు. అయితే ఆ తర్వాతా 2022లో తిరిగి మూడింటిని ఒకే కార్పొరేషన్ కిందకు తీసుకువచ్చారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ విస్తీర్ణం ప్రస్తుతం 1,400 చదరపు కీలోమీటర్లు. దీనివల్ల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్యలు, పారిశుధ్య నిర్వహణ వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. మరొవైపు నగర విస్తీర్ణం వల్ల అభివృద్ధి త్వరిత గతిన సాగుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడాతాయన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే హైదరాబాద్ నగరం , ఢిల్లీ ని ఒకే రీతిన చూడలేమని, దేశానికి ఢిల్లీ రాజధాని కావడంతో పాటు ఓఆర్ఆర్ వరకు ఉన్న హైదారాబాద్ ను చూస్తే అది ఢిల్లీ తక్కువ విస్తీర్ణంలో ఉంటుంది. కనుక గ్రేటర్ హైదరాబాద్ ను రెండు భాగాలుగా విభజిస్తే పారిపాలన సౌలభ్యానికి మంచిదన్న అభిప్రాయం ఉంది. మొత్తాన్ని రెండుగా విభజించడం రెండు ఒకేలా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# కవిత కండిషన్స్...



హైదరాబాద్, మే 27 బీఆర్ఎస్ పార్టీలో కవిత కొనసాగుతారా? లేక తన దారి తాను చూసుకుంటారా? అన్న అంశం ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. తాను తండ్రికి రాసిన లేఖను కొందరు కావాలనే బయట పెట్టారని కవిత బహిరంగంగానే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. తన తండ్రి కేసీఆర్ దేవుడని.. కానీ కొందరు దెయ్యాలు ఆయన చుట్టూ ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు కవిత. తద్వారా పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న కొందరితో కవితకు పడడం లేదని స్పష్టం అవుతోంది. ఇదిలా ఉంటే.. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కవిత కొన్ని కండిషన్లు పెట్టినట్లు తెలుస్తోంది. వాటికి ఒప్పుకోకుంటే తనదారి తాను చూసుకుంటానని స్పష్టం చేసినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. సోషల్ మీడియాలోనూ ఈ మేరకు జోరుగా ప్రచారం సాగుతోంది. ఆయా కథనాల ప్రకారం కేసీఆర్ కు కవిత పెట్టిన 6 కండిషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కేసీఆర్ వద్ద కవిత డిమాండ్ పెట్టినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ లేదా అందుకు సమానమైన హోదా ఇవ్వాలని ఆమె కోరుతున్నట్లు తెలుస్తోంది. ఈ కండిషన్ కు ఒప్పుకోకుంటే తాను పార్టీలో కొనసాగేదే లేదని ఆమె స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. తనను జైలుకు పంపించి.. ఇబ్బందులు పెట్టిన బీజేపీతో ఎప్పటికీ పొత్తు పెట్టుకోవద్దని కేసీఆర్ కు కవిత స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు వివిధ వేధికలపై కేసీఆర్ తో పాటు ముఖ్య నేతలు స్పష్టం చేయాలని ఆమె కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కేసీఆర్ కు రాసిన లెటర్లోనూ బీజేపీతో పొత్తు ఉంటుందని బయట ప్రచారం జరుగుతున్న విషయాన్ని కవిత ప్రస్తావించిన విషయం తెలిసిందే. తాను కేసీఆర్ కు రాసిన లేఖ ఎలా బయటకు వచ్చిందో చెప్పాలని పార్టీని కవిత డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిన్న కేసీఆర్ ఫామ్ హౌజ్ లో ఉన్న ఇద్దరు, ముగ్గురు ముఖ్య నేతలతో కవిత మాట్లాడినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. లీక్ చేసిన వారి పేర్లు బయటపెట్టాలని.. వారిపై చర్యలు తీసుకోవాలని కవిత స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. అప్పటి వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటానని ఆమె చెబుతున్నట్లు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ సాగుతోంది.2018 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లోని 7 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులే విజయం సాధించారు. అనంతరం కొన్ని నెలల్లోనే జరిగిన ఎంపీ ఎన్నికల్లో మాత్రం కవిత ఓటమి పాలయ్యారు. అయితే.. కొందరు ఎమ్మెల్యేల వెన్నుపోటు కారణంగానే తాను ఓటమి పాలయ్యానన్నది కవిత వాదన. వీరిలో కొందరిపై చర్యలు తీసుకోవాలని ఆ సమయంలోనే కేసీఆర్ ను కోరినా సీరియస్ గా తీసుకోలేదని కవిత వాపోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా వారిని నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతల నుంచి తప్పించి కొత్త వారికి అప్పగించాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో తాను సూచించిన వారికే నియోజకవర్గ ఇన్చార్జి పదవులు ఇవ్వాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొన్ని సెగ్మెంట్ల బాధ్యతలను సైతం కూడా తాను సూచించిన వారికే అప్పగించాలన్నది కవిత డిమాండ్ గా తెలుస్తోంది.తెలంగాణ ఉద్యమంలో తాను ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి సంస్థ కీలక పోషించిందని కవిత చెబుతున్నారు. బతుకమ్మ, బోనాలతో తాము తాము చేపట్టిన సంస్కృతిక ఉద్యమం బీఆర్ఎస్ కు కూడా కలిసి వచ్చిందని ఆమె వాదిస్తున్నారు. కానీ, తనకు మినహా జాగృతి నుంచి ఎవరికీ టికెట్లు దక్కలేదని వాపోతున్నట్లు కవిత సన్నిహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కనీసం 5-10 మంది జాగృతి నేతలకు నియోజకవర్గ ఇన్చార్జులుగా బాధ్యతలు ఇప్పగించాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు మీడియాలో చర్చ సాగుతోంది.

# ఆధార్ ఈ-సిగ్నేచర్ సిస్టమ్

నల్గోండ, మే 27, తెలంగాణలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా మరో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధార్-ఈ సంతకం విధానం అమలు చేయనుంది. తొలుత ఆర్మూర్, కూసుమంచి కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం అమలు కానుంది.అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో.. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం విధానాన్ని కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశివంచారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు సచివాలయంలోని తన కార్యాలయంలో.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి.. స్లాట్ బుకింగ్ విధానం, పనిభారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్లాట్ బుకింగ్‌తోపాటు.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా.. ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని వెల్లడించారురాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో.. ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పొంగులేటి అధికారులకు సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ఆర్‌వోలను నియమించారు. అవినీతి లేకుండా.. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ.. ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచే విధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలని శ్రీనివాస రెడ్డి సూచించారురిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం.. స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి.. 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు.

# ఇక మంచిర్యాలకు పరుగులు..

అదిలాబాద్, మే 27, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రహదారి (హెచ్‌కేఆర్ రోడ్డు), లేదా రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా కొత్త గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నూతన రహదారికి సంబంధించి మూడు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో ఒక ప్రతిపాదనకు సూత్రప్రాయ ఆమోదం లభించింది.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న 207 కిలోమీటర్ల నాలుగు వరుసల రాజీవ్ రహదారి ప్రైవేటు కాంట్రాక్టర్ ఆధీనంలో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2010లో పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో ఈ రోడ్డు నిర్మాణం, నిర్వహణ కోసం ఒక సంస్థకు 25 ఏళ్ల కాలానికి (2036 ఫిబ్రవరి 14 వరకు) అప్పగించారు. ఈ సంస్థ టోల్ వసూలు, రోడ్డు నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుంది. అయితే.. కాలక్రమేణా వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో.. ఈ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య అధికమైంది.ముఖ్యంగా జూబ్లీ బస్ స్టాండ్ నుంచి శామీర్‌పేట వరకు.. ఆ తర్వాత మంచిర్యాల వరకు ప్రయాణం కష్టతరంగా మారింది. అంతేకాకుండా.. ఈ రోడ్డులో ఉన్న మలుపుల కారణంగా ప్రమాదాలు కూడా ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత రోడ్డుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. ఎన్‌హెచ్‌ఏఐ, ఆర్‌అండ్‌బీ అధికారులు మూడు ప్రతిపాదనలను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో వివరించారు. ఈ ప్రతిపాదనల్లో మూడో ప్రతిపాదనకు సీఎం సూత్రప్రాయ ఆమోదం తెలిపారు.మొదటి ప్రతిపాదనల్లో.. ప్రస్తుత రోడ్డుకు ఎడమవైపున 188 కిలోమీటర్ల దూరంతో ఉండే ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై తుర్కపల్లి, వర్గల్, దుబ్బాక, హరిదాసనగర్, కోనాయిపల్లి, దాతోజీపేట, అంతర్గాం మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్‌-63కి అనుసంధానమవుతుంది. ఈ మార్గంలో శామీర్‌పేట చెరువు, అప్పర్ మానేరు డ్యామ్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుల పరిధిలో నిర్మాణం చేపట్టాల్సి ఉన్నందున నిర్మాణ వ్యయం రూ. 4,700 కోట్లు అవుతుందని అంచనా.ప్రతిపాదనల్లో.. ఇది శామీర్‌పేట నుంచే ప్రారంభమై నారాయణపూర్, ఎర్రవల్లి, తిమ్మాపూర్, కొమురవెల్లి, అంకుశాపూర్, నగునూర్, బస్వాపూర్, నవాబ్‌పేట, చిగురుమామిడి, తడికాల, మానేరు రివర్ క్రాసింగ్, కొలనూర్, వెన్నంపల్లి, ఏదులాపురం, లక్కారం నుంచి పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్‌-63కి కలుపుతారు. గ్రీన్‌ఫీల్డ్ విధానంలో 160 కి.మీ., జాతీయ రహదారుల అనుసంధానంగా మరో 46 కి.మీ. నిర్మాణం ఉంటుంది. ఈ మార్గంలో కొంతమేర అటవీ భూమి కావాల్సి ఉండగా, నిర్మాణానికి రూ. 4,000 కోట్లు అవసరమని పేర్కొన్నారు.

మూడో ప్రతిపాదనలో.. ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై నారాయణపూర్, కొమురవెల్లి దగ్గర ఎన్‌హెచ్‌-365బీ వరకు ఆప్షన్-2లో ఉన్న విధంగానే ఉంటుంది. ఆ తర్వాత చేర్యాల దగ్గరి నుంచి భైరాన్‌పల్లి, కన్నారం, ముల్కనూర్, ఎల్కతుర్తి, కమలాపూర్, మర్రిపల్లిగూడెం, టేకుమట్ల.. ఆ తర్వాత మానేరు డ్యామ్ క్రాస్ అయి ముత్తారం, పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాలకు దగ్గర్లోని ఎన్‌హెచ్‌-63కి కలుపుతారు.దీని నిర్మాణానికి రూ. 3,000 కోట్ల నిధులు కావాల్సి ఉంటుందని అంచనా. ఈ మూడు ఆప్షన్లలో ఇదే ఉత్తమంగా ఉందని అధికారులు పేర్కొనడంతో సీఎం దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారు. మంచిర్యాల వరకు నిర్మించబోయే ఈ రోడ్డును భవిష్యత్తులో నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు పలు భాగాలుగా నిర్మితమవుతున్న జాతీయ రహదారికి అనుసంధానం చేయనున్నారు. ఇది తెలంగాణతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య రవాణాను మెరుగుపరుస్తుంది..

## త్వరలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక శాఖ - మంత్రి సీతక్క



త్వరలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక శాఖ ను ఏర్పాటు చేసి గిరిజన జాతుల, తెగల అస్తిత్వాన్ని ఔన్నత్యాన్ని పరిరక్షించే ప్రయత్నం చేస్తామని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. నిర్మల్ జిల్లా లోకేశ్వరం గ్రామం లో ఆదివాసుల పోరాటయోధుడు కొమరం భీం విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడారు. నాయక్ పోడ్ తెగ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ నినాదం తెలంగాణ ఉద్యమ నినాదం అయిన నీళు నిధులు నియామకాలు కి స్ఫూర్తి, ఆయన పోరాట స్ఫూర్తి అయిన మా భూమి మాకు కావాలి, మా వనరులు మాకు కావాలి అనేది తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి. ఆదివాసీల చరిత్ర అంత పోరాటాల చరిత్రనే. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ఆ జాతుల ఆస్తులుగా అభివర్ణిస్తూ, ఆయా జాతుల భాషా, వేష, ఆట, పాట, మరియు దేవుళ్ళని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటే గొండ్, కోలాం, లంబాడ ఇలా కొన్ని జాతులే గుర్తొస్తాయి, నాయక్ బోడ్ తెగ ఉందనే విషయం చాలా మందికి తెలియదు అని అన్నారు. నాయక్ బోడ్ తెగ గోదావరి పరివాహ ప్రాంతమైన మైదాన ప్రాంతంలో ఉన్నారని అయిన ఇంకా గుర్తింపు రాలేదని అన్నారు. వరంగల్ జిల్లాలో కోయ భాషా అంతరించిపోతున్న విషయాన్ని ఉటంకిస్తూ ఒకింత బాధను వ్యక్తపరిచారు. కొంతమంది గిరిజన తెగలకు చెందిన వారిగా గుర్తుపడతారు అని భాషను వేషధారణను దూరం పెడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు లాంటి ప్రాంతంలో కూడా ఆ పరిస్థితి నెలకొంది అని గుర్తుచేశారు. నాయక్ బోడ్ తెగ ఉన్నట్లుగా జిల్లా అధికారులకు కూడా తెలియట్లేదని చెప్తూ, సదరు తెగలు ఐకమత్యాన్ని కలిగి ఉండాలి అని అన్నారు. ఐక్యంగా ఉంటేనే అధికారులు, నాయకులు గుర్తిస్తారని చెప్పారు. కులగణనలో కూడా తమ తెగను ఎస్టీ నాయక్ బోడ్ తెగ గా రాయించుకోవాల్సింది గా చెప్పారు. ప్రభుత్వం తరపున ప్రత్యేక గుర్తింపు కోసం ఉన్నతాధికారులతో, ముఖ్యమంత్రితో మాట్లాడుతానని అన్నారు. నకిలీ ఎస్టీ సర్టిఫికెట్స్ రాకుండా జాగ్రతలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఏ తెగ జాతి అయిన జయించాలి అంటే, పిల్లలు బాగా చదువుకోవాలి అని, ఐక్యంగా ఉండాలి అన్నారు. నాయక్ బోడ్ కమ్యూనిటీ కి ఏ కష్టం వచ్చిన తనను సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, అధికారి, పేద, అణగారిన వర్గాల పక్షాన పనిచేస్తున్నదని అన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలకు చంద్రబాబు తూట్లు పొడిచారు

## ఎన్టీఆర్ కు జరిగిన అన్యాయంపై మహానాడులో చర్చించాలి మాజీ మంత్రి శైలజానాథ్

అమరావతి మే 27 : మహానటుడు సీనియర్ నాయకుడు ఎన్టీఆర్ ఆశయాలకు చంద్రబాబు తూట్లు పొడిచారని, ఈ రోజు ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తూ ఉంటుందని, ఎన్టీఆర్ కు జరిగిన అన్యాయంపై మహానాడులో చర్చించాలని మాజీ మంత్రి శైలజానాథ్ తెలిపారు. టిడిపిది మహానాడు కాదని, దగానాడని శైలజానాథ్ అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన ఘనుడు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. టిడిపికి నిజమైన వారసులు ఎవరు? అని ప్రశ్నించారు. అసలు వారసుడు బాలకృష్ణ దబిడి..దిబిడి అంటూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలి? అని ప్రజల సంక్షేమం ఆపేసి.. విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్నారని శైలజానాథ్ మండిపడ్డారు.

## అహల్య భాయ్ హోల్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

## -సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్

జగిత్యాల రాణి అహల్యాబాయ్ హోల్కర్ జీవితాన్ని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ అన్నారు.సామాజిక సమరసత వేదిక జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహారాణి అహల్యాబాయ్ హోల్కర్ త్రిశతాబ్ది ఉత్సవ ముగింపు కార్యక్రమము స్థానిక గీత విద్యాలయం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం,చిత్రలేఖనం అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానము చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో జన్మించి రాజ్యానికి మహారాణిగా ఉంటూ పాలనాపరంగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. మహిళా సాధికారత కోసం కృషిచేసిన మహనీయురాలుహోల్కర్ అని కొనియాడారు. విదేశీ దండయాత్రలో దేశంలో దెబ్బతిన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కాశి, మధుర, సోమనాథ్, అయోధ్య తదితర దేవాలయాలను పునరుద్ధరించడమే కాకుండా అక్కడ భక్తుల కోసం అన్న సత్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. రాణి అహల్యాబాయ్ హోల్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అంకం లక్ష్మణ్, డా.అరుణ సామాజిక సమరసత వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు కనికరం లచ్చన్న, కార్యదర్శి సోమిరెడ్డి భూమిరెడ్డి, ఉపాధ్యక్షులు సింహరాజు సూర్యనారాయణ, ఆకుతోట వెంకటరమణారెడ్డి, ఇల్లెందుల పురుషోత్తం, భోంధూకురి శ్రీనివాస్, భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు,అశోక్ రావు, లక్ష్మణరావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన 18 మంది మావోయిస్టులు

ఛత్తీస్‌గఢ్ మే 27: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా లో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ బెటాలియన్‌లో చురుకుగా ఉన్న నలుగురితో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. వారిలో 10 మందిపై కలిపి మొత్తం రూ.38 లక్షల రివార్డు ఉంది.సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు ఆ 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న నక్సల్ రహిత గ్రామ పంచాయతీ పథకం కింద సాధించిన విజయంగా దీన్ని ఎస్పీ పేర్కొన్నారు. కాగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో పెద్దఎత్తున మావోయిస్టులను భద్రతాదళాలు మట్టుబెట్టాయి. ఈ నేపథ్యంలో వీరు లొంగిపోయినట్లు తెలుస్తోంది.

# భూ వివాదంలో మహిళను హత్య చేసిన మనోజ్ అనే రౌడీషీటర్, ప్రోత్సహించిన తల్లి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు.

**పలు కేసులలో నిందితుడిగా ఉండి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న మనోజ్ పై 2024 సంవత్సరంలో రౌడీ షీట్ ఓపెన్.**

**పలు కేసుల్లో నిందితునిగా ఉన్న మనోజ్ కి కోర్టు ద్వారా త్వరితగతన శిక్షలు పడే విధంగా కృషి.**

**పాత నేరస్తులు తరచు నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.**





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం ),** చందుర్తి మండల పరిధిలోని మహిళా హత్య కేసు కు సంబంధించిన వివరాలను మంగళవారం రోజున ఒక ప్రకటనలో వెల్లడించిన జిల్లా ఎస్పీ.

నిందితుల వివరాలు.

1). బొల్లు మనోజ్ తండ్రి స్వామి 20 సంవత్సరాలు, నివాసం చందుర్తి.

2). మోహినవ్వా ఏ మల్లవ్వ, 52, నివాసం చందుర్తి.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చందుర్తి మండలానికి చెందిన బొల్లు మల్లవ్వ వయసు 57 సంవత్సరాలు అనువారికి బొల్లు మనోజ్ తండ్రి స్వామి 20 వయసు అనే వారికి గత కొంతకాలంగా భూమి విషయంలో గొడవలు జరగగా ఎలాగైనా బొల్లు మల్లవ్వ అనే వారిని అడ్డు తొలగించుకోవాలని ఉద్దేశంతో బొల్లు మనోజ్ తల్లి అయిన మోహినవ్వా ఏ మల్లవ్వ ప్రోత్సాహంతో కక్షపూరితంగా బొల్లు మనోజ్ సోమవారం రోజున సాయంత్రం వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లే దారిలో చందుర్తి మండలం పెద్దమ్మ గుడి సమీపంలో కొబ్బరి బోండాలు కొట్టే కత్తితో బొల్లు మల్లవ్వ పై దాడికి పాల్పడి హత్య చేసి చందుర్తి పోలీస్ స్టేషన్లో లొంగి పోగా చందుర్తి పోలీసులు హత్య చేసిన బొల్లు మనోజ్ అతన్ని ప్రోత్సహించిన తల్లి మోహినవ్వా లపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కత్తి, మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని మంగళవారం రోజున రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

2023 సంవత్సరంలో హత్య కేసులో, దొంగతనం, బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందితుడుగా ఉన్న మనోజ్ ని గతంలో రెండు కేసులలో జువైనల్ హోమ్ కి మరియు రెండు కేసులలో రిమాండ్ చేయడం జరిగిందని, పై కేసులు కోర్టులో ట్రయాల్ నందు ఉన్నందున కోర్టు మానిటరింగ్ సిస్టం బలోపేతం చేసి తరచూ రివ్యూ చేస్తూ నిందితునికి శిక్షలు పడే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. పలు కేసులలో నిందితుడిగా ఉండి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న మనోజ్ అనే వ్యక్తిపై 2024 సంవత్సరంలో రౌడీషీట్ ఓపెన్ చేసి నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పలుమార్లు చందుర్తి పోలీస్ ల ఆధ్వర్యంలో సత్ప్రవర్తనతో మెలగాలని పలుసార్లు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

పాత కేసులలో నిందితులుగా ఉండి తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో రౌడీషీటర్స్ పై నిరంతరం నిగా కఠిన తరం చేయడం జరుగుతుందని తెలిపారు.

# తీర్థయాత్రలకు వెళ్లే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు




**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే-26 (ప్రజాబలం ప్రతినిధి)** తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర- ఎస్ సి జెడ్ బి జి 44):

ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్.మీదుగా.వెళ్తుంది ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %-% ఎస్ సి జెడ్ బి జి 43 ): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %-% ఓంకారేశ్వర్) %-% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ %-% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ?డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది.


సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845, 9281030749, 9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు %www.irctc-tourism.com% వెబ్సైట్ ని సంప్రధించాలని ,డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ ఐఆర్సిటిసి - టూరిజం తెలిపారు.

# తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేందుకే చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట వరిధాన్యం తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేందుకే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారుమంగళవారం కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామం లో గల వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు 9000 క్వింటాళ్ల వరిధాన్యం కొనుగోలు చేసినట్టు లోడ్ చేసిన ధాన్యాన్ని దుద్దెడ వరలక్ష్మి రైస్ మిల్లులో దిగుమతి చేస్తున్నట్లు సెంటర్ ఇన్చార్జి కలెక్టర్కు తెలిపారు. అకాల వర్షాల బారిన ధాన్యం తడవకుండా టార్పాలిన్ సీట్లు ఎక్కువ మొత్తంలో ఉంచుకోవాలని మిగిలిన ధాన్యాన్ని సైతం తేమశాతనీ రాగానే వెంటనే లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గజ్వేల్ మండలంలోని సింగాటం గ్రామంలో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు12,342 క్వింటాల్ వరిధాన్యం కొనుగోలు చేసి వడ్డేపల్లి-శివసాయి బాలాజీ మిల్ లో దిగుమతి చేసినట్టు సెంటర్ ఇన్చార్జిలు కలెక్టర్ కి తెలిపారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, అడిషనల్ డిఆర్డి ఓ మధుసూదన్, ఆయా మండల తాసిల్దార్ లు సుజాత, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు ,నిమ్జ్ కు భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:రీజనల్ రింగ్ రోడ్డు,నిమ్జ్ పూర్తయితే జిల్లాలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి,మంగళవారం కలెక్టరేట్ లో మిని సమావేశ మందిరంలో రెవిన్యూ,నిమ్జ్ ప్రత్యేక అధికారు ల తో భూసేకరణ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్,రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు,నిమ్జ్ కు12500 ఎకరాలకి 7500 ఎకరాలు భూ సేకరణ చేసి సేకరించిన భూమికి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలన్నారు,రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే రవాణా సులభతరం అవుతూ విద్య ,వాణిజ్య, వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గాల రూపురేఖలు మారిపోతాయి అన్నారు,నిమ్జ్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు,ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిమ్జ్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం అందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు,ఈ విషయంపై ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు,ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఆయా మండలాలలో గ్రామాల వారీగా చేసిన భూసేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు,ఇంకా ఎంత సేకరణ చేయాల్సి ఉంది అన్న వివరాలను కలెక్టర్ ఆయా మండలాల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అన్ని గ్రామాలలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి నిమ్జ్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి,నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డిఓలు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఆదివాసులపై హత్యాకాండను అపాలి

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపాలి

## ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా జగిత్యాలలో శాంతి ర్యాలీ




జగిత్యాల, :ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం ఆదివాసులపై చేస్తున్న హత్యకాండను అపాలని ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జగిత్యాల లో వామపక్ష, ప్రజాతంత్ర, అంబేద్కర్ వాదుల, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నాయకులు శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగర్ వెంటనే ఆపాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి కాల్పుల విరమణ ప్రకటించాలని పేర్కొన్నారు.ఆదివాసులపై ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితొ విచారణ జరిపించాలని, అలాగే రాజ్యాంగం లోని 5, 6వ షెడ్యూల్ ని అమలుపరిచి ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.అమరుల భౌతిక కాయాలన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వానికి నాయకులు విజ్ఞప్తి చేశారు.జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కని ప్రాథమిక హక్కులను హరించే ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని ప్రజలకు ఈ వాస్తవాలు తెలియనీయకుండా వారిని మతమౌఢ్యులుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు.ప్రజలు మేలుకోకపోతే అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను లేకుండా చేయాలని ప్రయత్నిస్తుందని ఈ విషయాల్లో ప్రజలు ప్రశ్నించే గొంతులకు అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, పౌర హక్కుల సంఘం నాయకులు పొన్నం రాజమల్లు, భారత్ బచావో నాయకులు పిట్టల నారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు చింత భూమయ్య, గల్ఫ్ బాధిత సంఘం నాయకులు జిల్లా రవి గౌడ్ ,డి ఎల్ పి ఓ జిల్లా అధ్యక్షులు ఈ ప్రమోద్ కుమార్, ఏఐకేఎంఎస్ నాయకులు గాజంగి రాజేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి: ఎంపీడీఓ రాణెమ్మ



యోగ సాధన ప్రతి ఒక్కరి దినచర్యలో ఒక సాధనంగా చేసుకోవాలని సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండలంలోని స్థానిక భార్గవ రాయల్ పాఠశాల నందు యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా టిఓటి (ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ )లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ రోజు వారి జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవడం వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుందని, అలాగే మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా కార్యక్రమానికి మండలంలోని ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకొని యోగా కార్యక్రమానికి సంసిద్ధం కావాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం నిర్వహించే పాఠశాలలో మట్టి, బురదలోని శిక్షణ కార్యక్రమం నిర్వహించడం విడ్డూరం. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి, ఎంఈఓ ఆదాం భాష, పోలకల్ హోమియోపతి డాక్టర్ హుస్సేన్ బి, ఏపీవో రామన్న,యోగ మాస్టర్లు, పంచాయతీ కార్యదర్శులు,ఆయా పాఠశాల పిఈటి టీచర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి.

## యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి. అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) మే 27 :** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం ను నిర్వహించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.

విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కిట్లను తెప్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డి ఎస్ బి కిషోర్, మాదకద్రవ్య ఎస్ ఐ సురేష్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, సూపరింటెండెంట్ జిల్లా హాస్పిటల్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా నిషేధం & ఎక్సైజ్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారంలో సర్వేయర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 27 :** భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని లైసెన్స్ సర్వేయర్లు పూర్తిగా తెలుసుకొని ఉండాలని, సమస్యల పరిష్కారంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల శ్రీ శిషోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా సర్వే భూరికార్డుల ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భూములకు సంబంధించి వివిధ రకాల సర్వే నిర్వహించవలసి ఉంటుందని,ప్రభుత్వ భూములు,అసైన్డ్ భూములు, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే,ఎఫ్ లైన్ సర్వే వంటి వివిధ సందర్భాలు ఉంటాయని తెలిపారు.సర్వే ప్రక్రియలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని,గ్రామాలు,మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో,సరిహద్దు వివాదాల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ నేపథ్యంలో సర్వేయర్లకు అందించే శిక్షణ ఎంతో ముఖ్యమని,శిక్షణలో ప్రతి అంశాన్ని ఏకాగ్రతతో నేర్చుకోవాలని,చట్టంను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.జిల్లాలో శిక్షణ కార్యక్రమానికి 162 మంది హాజరు కావలసి ఉండగా 153 మంది హాజరయ్యారని తెలిపారు.ఆధునిక సాంకేతికను వినియోగించుకొని సర్వేలో చిత్తశుద్ధితో పని చేయాలని, సర్వే ప్రక్రియలో ప్రతి చర్యను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు నిర్దేశితలక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 27 :** రైస్ మిల్లర్లు ఖరీఫ్ 2024-25 సంబంధించి సి.ఎం.ఆర్. డెలివరీ నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్తో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు,రైస్ మిల్లర్లతో సి.ఎం.ఆర్.డెలివరీ, 2022-23 రబీ ధాన్యం వేలం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...2024-25 ఖరీఫ్ సంబంధించిన సి.ఎం.ఆర్.(కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్ ఎ.సి.కె.లక్ష్యాలను సైతం పూర్తి చేసి రబీకి సంబంధించి ధాన్యం ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు.సకాలంలో డెలివరీ పూర్తి చేయని పక్షంలో ధాన్యం దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపారు.మిల్లుల వారిగా పెండింగ్లో ఉన్న లక్ష్యాల వివరాలను తెలుసుకొని అధికారులు,రైస్మిల్లర్లు సమన్వయంతో పని చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.2022-23 రబీకి సంబంధించి ధాన్యం వేలంలో వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని, లేని పక్షంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఆర్.ఐ. మురళీకృష్ణ, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 23 వేల 348 మంది రైతుల ఖాతాలలో 238 కోట్ల రూపాయల జమ

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 27 :** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 23 వేల 348 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 62 వేల 870 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 238 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 140 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యుద్ధంగా పని చేస్తున్నారని,నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని,అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు.ధాన్యం కొలతలు పరిశీలించి గ్రేడ్ ఎ,సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు,నీడ,ఓ. ఆర్.ఎస్.,గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని,రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) మే 27 :** భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ నెల 26 నుండి జూలై 26 వరకు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే , ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లదే కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యారోగ్య శాఖలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

## జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 27 (ప్రజాబలం ప్రతినిధి):** జిల్లాలో వైద్యారోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు.ఇది వరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 4 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు గాను 1 అభ్యర్థి, కాంట్రాక్టు ప్రాతిపదికన 1 ల్యాబ్ మేనేజర్ పోస్టులకు గాను 6 అభ్యర్థులు, 5 ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు గాను 11 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. ఈ ఇంటర్వ్యూలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలి

**ఉపాధ్యాయులు టెక్నాలజీ ఉపయోగించుకొని బోధించాలి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పెంచే దిశగా కృషి చేయాలి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:పోతిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరిశీలించారు,ఉపాధ్యాయుల శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సెలవు రోజుల్లో కూడా స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శిక్షణ శిబిరాలకు రావడం అభినందనీయం ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉంది విద్యా బోధనా ఫలితాలు అద్భుతం ఉపాధ్యాయుల కృషితో ఎంతో మందిని ప్రయోజకులుగా చేసిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా కృషి చేయాలి,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్యను అందించే ప్రణాళికలు తయారు చేసుకోవాలి,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలి,విద్యార్థుల తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ప్రధాన భూమిక పోషిస్తుంది .. ఈ పోటీ తత్వంలో మీయొక్క అనుభవాన్ని రంగరించి విద్యార్థులకు మంచి బోధన అందించాలి,గతంలో బడికి రాని విద్యార్థులను ఇంటి వరకు వెళ్ళి ఎందుకు రావడం లేదని అడిగే వారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.. ప్రభుత్వ పాఠశాల ప్రచారాన్ని పెంచాలి,పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యుల పాత్ర కీలకం శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేయాలి,కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, మాజీ సిడిసి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి ,మండల విద్యాధికారి విద్యాసాగర్, పట్టణ కార్యదర్శి నర్సింలు, మాజీ కౌన్సిలర్ రామప్ప, ఎర్రోళ్ల చిన్న, మల్లేశం ఉపాధ్యాయులు ఉన్నారు.



# చిత్త శుద్ధితో వ్యవహరిస్తే వందల సంఖ్యలో ఇళ్ళ నేలమట్టం.

## కొండని త్రవ్వి ఎలుకను పట్టిన చందంగా మణికొండ మునిసిపల్ అధికారుల వ్యవహారం.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 27 మే 2025**గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట మంగళవారం రోజున మణికొండ పరిధిలోని అల్కాపూర్ టౌన్షిప్ రోడ్డు 19 పరిసర ప్రాంతాల్లో బి.ఆర్.ఎస్ పార్టీ తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసిస్తూ తాము కూడా పాల్గొని పలు సమస్యలను తెలియ పరచారు. పేరుకు కొద్దిపాటి అనుమతులు గైకొని అంతస్తులపై అంతస్తులు వేస్తున్నను నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, గమ్మున ఉండడం మణికొండ మునిసిపల్ అధికారులకే చెల్లుబాటు అవుతుందని స్థానిక ప్రజలు తెలుపుతూ, తమకు గిట్టని వారికి చెందిన ఒక ఇంటి పైకప్పు కొద్దిపాటి కూల్చివేత గావించి తాము చట్టరీత్యా బాధ్యతతో వ్యవహరిస్తున్నామని నమ్మబలకడం వీరికి పరి పాటేనని, నిజానికి అధికారులు చిత్త శుద్ధితో వ్యవహరిస్తే కొన్ని వందల సంఖ్యలో ఇండ్లను కూల్చ వలసి వస్తుందని స్థానిక ప్రజలు తెలిపినారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులు తలిస్తే వర్షాలు మొదలౌతున్నవి కావున వీధులలో, ఖాళీ ప్లాటులలో పేరుకు పోయిన చెత్తను వెంటనే శుభ్ర పరచాలి తత్వార కొంత మేర దోమలు పెరగకుండా నివారించ వచ్చును మరియు విష పురుగుల బారిన పడకుండా ఉండవచ్చు, రోడ్డులలో ఉన్న చిన్న చిన్న గుంతలను వెంటనే మూసివేయాలి తత్వార చిన్న పాటి ప్రమాదాలను అరికట్ట వచ్చును.

వర్షపు నీరు, మురికి నీరు సాఫీగా వెళ్ళడానికి డ్రైనేజ్ వ్యవస్థను వెంటనే శుభ్ర పరచాలి. రహదారి కూడలిలలో వర్షపు నీరు హార్వెస్టింగ్ పిట్ లను కట్టాలి, తత్వార నీటి మట్టం పెరుగుదలకు అవకాశం ఉంటుందని, వీధి దీపాలు సరిచేస్తే చీకట్లో జరిగే అపాయాల నుండి జాగ్రత్త వహించ వచ్చని స్థానికులు తెలిపారు. వీధి శునకాలకు షెల్టర్ షెడ్ నిర్మించాలనీ తత్వార పిల్లలు, వయోజనులు వాటి భారీ నుండి తప్పించు కోవచ్చనీ అభిప్రాయ పడ్డారు. మణికొండలో ఆస్తి పన్ను పెంచిన విధానాన్ని, హైదరాబాద్ మునిసిపల్ వారు ప్రస్తుతం అమలు పరుస్తున్న విధానంలో తేడా ఏమిటో, ఎందుకు తేడా ఉన్నదో ప్రజలకు సవివరముగా తెలియ పరచ వలసిన బాధ్యత అధికారులకు ఉందని వాపోయారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, భాను చందర్, సుమ నళిని, బొడ్డు శ్రీధర్, రాజేంద్రప్రసాద్, చెరుకూరి బాలాజీ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి పనులను స్థానిక గ్రామాల్లో నిర్మాణ రంగంలో ఉన్న వారికే ఇవ్వాలి

## మండల సిపిఐ పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్



**బోయినిపల్లి (ప్రజా బలం దినపత్రిక మే 28 )**తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కొరకై ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మంజూరైన ఇండ్ల పనులను స్థానికంగా ఉన్న గ్రామాల భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకే పని కల్పించే విధంగా చూసి వారికి మొదటి ప్రాధాన్యత వారికే ఇవ్వాలని బోయినిపల్లి తాసిల్దార్ కీ వినతి పత్రం మంగళవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ వెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు ఇందిరమ్మ పట్టాలు మంజూరు చేయడం చాలా సంతోషమని గ్రామాల్లో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారి కుటుంబాలకు ఉపాధి కల్పించే విధంగా చూడాలని ఈ విధంగా కూడా పని కల్పించినట్లయితే వారికి ఓ పూట అన్నం దొరుకుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ అధ్యక్షులు ఎడపల్లి బాబు, బొజ్జ శ్రీను, రెడ్డివేని కనకయ్య, ఎడపల్లి రాజు, కన్నం శంకర్, బొడ్డు చిరంజీవి, లింగంపల్లి గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

## పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే27ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలో గల అన్ని గ్రామాల, రైతులు నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దని, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమవుతున్నారు, అధికారులు ముందస్తుగా రైతు విత్తనాల గురించి, అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దని, పుల్కల్ ఎస్సై క్రాంతికుమార్ పాటిల్, ఒక ప్రకటనలో కోరారు, సంబంధిత అధికారులు అందరూ, సమన్వయంగా కలిసి, విత్తనాలు మరియు పురుగు మందుల దుకాణాలను, తనిఖీ చేసి రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల, నిర్మూలనకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని, కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత, విత్తన సంస్థల డీలర్లు, మరియు వ్యాపారులపై ఉన్నదని, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా, మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు, రైతులకు వ్యవసాయానికి నష్టం కలిగేలా, నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై, కేసులు నమోదు చేస్తామన్నారు, ముందస్తు తనిఖీలు రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలని, గతంలో నకిలీ విత్తనాల కేసులో సంబంధం ఉన్న వారిపై నిఘా ఉంచాలని ఆయన అన్నారు, రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్, అన్నారు, నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవలని, లేబుల్ ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు, తక్కువ ధరకే వస్తున్నాయని, గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద , విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదని అన్నారు, ఇతర రాష్ట్రాల నుండి, మరియు ఇతర జిల్లాల నుండి, ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసే రైతులు, పోలీసులు,మరియు వ్యవసాయ శాఖ, అధికారుల సలహాలు తీసుకోవాలని అన్నారు, నకిలీ విత్తనాల గురించి అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి, రైతులు పోలీసు వారికి మరియు వ్యవసాయ శాఖ అధికారులకు, సమాచారం ఇవ్వాలని పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్, తెలియజేశారు.....

# పిడుగుపాటుతో యువకుడు మృతి.

## వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో విషాద ఛాయలు.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ్ (26) అనే యువ గొర్ల కాపరి మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం లో చోటు చేసుకున్న పిడుగుపాటు ఘటనలో దుర్మరణం చెందాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామ శివారులో జరిగింది. దాసరి లక్ష్మణ్ తలపైన పిడుగుపాటు జరిగి అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో రుద్రవరం గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. గ్రామస్తులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజల ప్రభుత్వం గా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# జీలుగు విత్తనాల పంపిణీ



**అబ్దుల్ నియోజకవర్గంలో ప్రతినిధి (మే27ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, ఆందోల్- జోగిపేట డివిజన్ వ్యవసాయ కార్యాలయంలో, ఈరోజు రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ చేశారు, మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులకు, జీలుగు విత్తనాలు 50% రాయితీతో రైతులకు అందించడం జరుగుతుందని, వ్యవసాయ సంచాలకులు, జి, రమాదేవి, తెలియజేశారు, డివిజన్ పరిధిలో ఆందోల్, పుల్కల్, హత్నూర, వట్టిపల్లి, పరిధిలో వ్యవసాయ కార్యాలయంలో%శ్రీ% జీలుగులు నిల్వ , రైతులు ఎవరికైనా కావలసినవారు, రైతులు ఆయా కేంద్రాలలో జీలుగు విత్తనాలు స్టాకు నిలువ ఎక్కువగా ఉన్నాయని, ఒకవేళ సరిపోలేని పక్షంలో జిల్లా వ్యవసాయ అధికారుల వద్ద, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావలసినవారు, మీ మండలాలలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వీటిని వాడడంలో, రైతులకు పంట దిగుబడులు పెరుగుతాయని, ఆమె తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, శ్రీహరి, లక్ష్మీకాంత్, మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్లు, చిట్యాల మధు,తుడుం యాదయ్య, అశోక్,రౌయ్యల యాదయ్య, పాల్గొన్నారు....

# భూముల కొలతల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం

## జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారంజిల్లా కేంద్రం లోని %ుణజ% లో మంగళవారం లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి , AD సర్వేలాండ్ రాజేందర్ తో కలసి పాల్గొని సర్వేయర్లకు మెటీరియల్ పంపిణి చేశారు.

ఈ నెల 26 నిన్నటి నుండి జులై 26 వరకు సుమారు 50 రోజుల పాటు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

భూముల కొలతల లో సర్వేయర్ల పాత్ర చాలా ముఖ్యమని, భూమి యొక్క సరిహద్దులను గుర్తించడం, కొలతలను తీసుకోవడం, భూమి యొక్క నమూనాలను తయారు చేయడం ద్వారా సర్వేయర్లు భూమిని సరిగ్గా ఉపయోగించుకోవడానికి , ప్లాన్ చేయడానికి సహాయపడతారు. వారు వివిధ రకాల సర్వేలను నిర్వహించి భూమి యొక్క స్థానం, కోణం , దూరాన్ని నిర్ణయించడానికి సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తారన్నారు

సర్వేయర్ల పాత్రను వివరిస్తూ:

భూమి యొక్క సరిహద్దులను గుర్తించడం తదితర వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర కీలకమని భూములకు సంబంధించి శిక్షణలో అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి. గ్రామాలు మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లదే ముఖ్యపాత్ర కనుక సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ శిక్షణకు 155 మంది హాజరయ్యారు. వీరికి సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు.

శిక్షణ ఉదయం 9.30 నుండి మధ్యహ్నం 1.00 గంట వరకు TTDC లో థియరి, ఉంటుందని అనంతరం ఫీల్డ్ కి వెళ్ళవలసి ఉంటుందన్నారు.

అలాగే ఉదయం 8.00 గంటలకు ఫీల్డ్ వర్క్ ఉంటుందని, రెండు బ్యాచ్ లుగా శిక్షణా ఇవ్వడం జరుగుతుందన్నారు

శిక్షణ ఇచ్చే నిర్వాహకులు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని, శిక్షణకు హాజరైన సర్వేయర్లు ప్రతీ అంశం పై సందేహాలను నివృత్తి చేసుకోవాలనీ అన్నారు.

:ఈ కార్యక్రమానికి డిప్యూటి ఇన్స్పెక్టర్ ఉట్నూర్ రామేశ్వర్, సర్వేయర్ గోవింద్ రావ్, నిషార్ అహ్మద్, ఫ్యాకల్టీ

తల్మీనోద్దీన్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులపై, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజు ఉదయం ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామ శివారులోని దర్శనాల గుట్టపై అక్రమంగా నిర్మించిన దర్గాను తొలగించడానికి శాంతియుతంగా ధర్నా చేస్తున్న బిజెపి నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామ మాజీ సర్పంచ్ మల్లేశం బిజెపి నాయకులపై, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కత్తితో నరికి చంపుతానని బెదిరించగా ఇట్టి విషయమై వేములవాడ రూరల్ పరిధి పోలీస్ స్టేషన్లో వేములవాడ రూరల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో పిటిషన్ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఆది జలంధర్, లక్కం తిరుపతి, సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్, గుమ్మడి శ్రీనివాస్, లింగంపల్లి కుంటయ్య, సుంకరి నరేందర్, తోట శేఖర్, చింతకుంట గౌతమ్, కట్ట శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో మృతి చెందిన కుటుంబానికి సెస్ ద్వారా ఆర్థిక సహాయం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావు సాయి పేట గ్రామానికి చెందిన పంబాల భూమయ్య అనే వ్యక్తి గతంలో కరెంట్ షాక్ తో మృతి చెందగా సెస్ ద్వారా తన కుటుంబానికి మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కును పంబాల భూమయ్య భార్య అనితకు సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మంగళవారం రోజున అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పంబాల అనిత మాట్లాడుతూ మా కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతికి, సెస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ ప్రతినిధులు బైరగోని మల్లయ్య, షేక్ రహీం, సెస్ ఏ ఈ దివ్య, మాజీ సర్పంచ్ కెందే గంగాధర్, నేతలు గంగాధర్, తిరుపతి, యూసుఫ్, షాదుల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాయిపల్లి లో నూతన పోస్టాఫీసు ను ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావ్





**గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, మే 27 ప్రజాబలం ప్రతినిధి:** –తూప్రాన్ లోని శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహాకాళీ దేవాలయం లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిష్టాపూర్ గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద ఆయనకు కిష్టాపూర్ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వెంకటాయపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాంచ్ పోస్టాఫీసును ఎంపీ రఘునందన్ రావు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వెంకటాయిపల్లి లో పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని తాజా మాజీ సర్పంచ్ లంబ వెంకటమ్మ కుమారుడు లంబ రమేష్ యాదవ్ ప్రజలు కోరగా పోస్ట్ ఆఫీసులను మంజూరు చేయడం జరిగిందన్నారు. పోస్ట్ ఆఫీస్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల అవసర నిమిత్తం అనేక స్కీములను కల్పించారన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకు సుకన్యా యోజన, పి ఎం జె వై, రెండు రూపాయల స్కీము ఇలా అనేక ఆసక్తికర పథకాలను ప్రవేశపెట్టాడని పేర్కొన్నారు. వాటిని పల్లెటూరి ప్రజలు సద్వినియోగ పర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ప్రెసిడెంట్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గజ్వేల్ ఇన్చార్జి సాయి, సర్పంచ్ ల ఫోరం తాజా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ నర్సోజి, కంటాయపాలెం వేణుగోపాల్, తాటి విట్టల్, మున్సిపల్ ప్రెసిడెంట్ జానకి రాం గౌడ్, లంబ రమేష్, పిట్ల పోచయ్య, మధుసూదన్ రెడ్డి, సంఖ్య యాదగిరి, నరసింహ రెడ్డి, మధు, శ్రీనివాస్, గట్టు అమర్ గుప్త, మనోహర బాద్ ఆయిలయ్య యాదవ్, పలువురు బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన చల్మెడ.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, యువత క్రీడల్లో రాణించాలని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం రోజున కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో బావు సాయి పేట మాజీ సర్పంచ్ కెందే గంగాధర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించగా, ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై టోర్నమెంట్ను వీక్షించారు. టోర్నమెంట్ లో గెలుపొందిన మొదటి విజేత ఫ్రంట్ లైన్ వారియర్స్ కు, ద్వితీయ బహుమతి బహుమతి పొందిన సుప్రీం స్పార్టన్స్ కు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలో గెలుపు, ఓటములు సహజమేనని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులు గంగాధర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ భూమారెడ్డి, కాశ వేణి మహేష్, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు గోపు పరశురాములు, మంతెన సంతోష్, వంశీ, లక్ష్మణ్, మహేందర్, మల్లేశం, శ్రీనివాస్, కాదాసు సంతోష్, జీవన్ గౌడ్, చేకూట మల్లేశం, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఆవరణలో యోగాపై అవగాహన



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 27** :అంతర్జాతీయ యోగా డే ను పురస్కరించుకొని దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మందమర్రి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో యోగా పై అవగాహన కల్పించారు. మన జీవన విధానంలో యోగాను అలవర్చుకోవడం వలన మానసిక ప్రశాంతత, ఆరోగ్యం మరియు రోజు వారి పనిలో కూడా ఉత్సాహంగా ఉంటామని డాక్టర్ నీరజ తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా ఇన్స్ ట్రక్టర్లు రామ్మోహన్, శైలజ ఫార్మసిస్ట్ లక్ష్మి, అటెండర్ కమలాకర్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఆయుర్వేద కేంద్రంలో యోగా రిజిస్ట్రేషన్లు

పిడుగురాళ్ల, యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా మంగళవారం కూడా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని ఆయుర్వేద వైద్యశాల నందు వైద్యాధికారిణి డాక్టర్ కే. మేఘమాల ఆధ్వర్యంలో యోగా రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్థానికంగా ఉన్నటువంటి ఆక్స్ఫర్డ్ ప్రాంతం, మార్కెట్ యార్డ్ నందు, వాసవి కళ్యాణ మండపం నందు యోగా శిక్షణ శిబిరాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఈ యోగా శిబిరాలు ఆత్మకూరు నరసింహమూర్తి, వడ్లమూడి వెంకయ్య చౌదరి, వి. నరసింహారావు, రమేష్ కుమార్ అనే గురువుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయని డాక్టర్ మేఘమాల తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా డాక్టర్ మేఘమాల తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేఘమాల తో పాటు ఆయుర్వేద కేంద్రం సిబ్బంది దూదేకుల బాబు పాల్గొన్నారు.





గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:ఆబిడ్స్ లో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పుష్పా అంజలి ఘటించి నివాలు అర్పించిన జి.నిరంజన్ ఓమీసీ కమీషన్ ఛైర్మెన్ , టి. కుమార్ రావు టీపీసీసీ సీనియరం ఉపాధ్యాక్షులు ,నిర్మల్ యాదవ్ ,శ్రీకాంత్ యాదవ్,ఆర్.బి.వినోద్ కుమార్, నర్సింగ్ రావ్ ,చంద్రమోహన్ యాదవ్ ,మరియు గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ గురించి 10 నిమిషాలు ఆలోచిస్తే మీ పార్టీలో ఆ నలుగురు తప్ప ఎవరూ ఉండరు కేటీఆర్

## మెట్టు సాయి కుమార్ ఫిషేర్మెన్ కార్పొరేషన్ చైర్మన్




నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:మేము ఇంకా ఏమి అనుకోలేదు మేము అనుకుంటే మీరు ఊహించిన దానికంటే ఎక్కువ ఉంటది మీభాషలోనే మా సమాధానం ఉంటుందికేటీఆర్ మాట అదుపులో పెట్టుకొని పొదుపుగా మాట్లాడాలితెలంగాణ రాజకీయ వ్యవస్థలో అజ్ఞాని కేటీఆర్తెలంగాణ కు కేటీఆర్ శకుని పాత్ర పోషిస్తుండురాత్రి తీసుకున్న డ్రగ్స్ తో తెలంగాణ భవన్ లో కూర్చొని చిల్లర మాటలు మాట్లాడుతుండుడ్రగ్స్ టెస్టుకు సిద్ధమా అన్న ఛాలెంజ్ కి భయపడ్డ కేటీఆర్ కు రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ నువిమర్శించే నైతిక హక్కు లేదుతెలంగాణ సమాజాన్ని పది సంవత్సరాలు కొరివిదయ్యం లాగ పీల్చుకొని తిన్నది మీరుకాంగ్రెస్ పార్టీ దయ్యం అంటుండుమీ సోదరి కవిత దయ్యం అనే పదం నీ గురించా,నీ మామ గురించా మీకే తెలియాలిదెయ్యం,శకుని అన్ని బీఆర్ఎస్ లోనే ఉన్నవిసిగ్గుండాలి కేటీఆర్ కుమీ తండ్రి చేసిన అరాచకాలు ఇంకా తెలంగాణ ప్రజలు మర్చి పోలేదుమీ నాయన కేసీఆర్ యువజన కాంగ్రెస్ నాయకుడుగా పనిచేసిండు తెలుసుకోరేవంత్ రెడ్డి కొట్టిన దెబ్బకు అదో పాతాళానికి పోయింది మీరు ,మీ పార్టీవైఎస్ఆర్ ని ఆదర్శంగా తీసుకొని రేవంత్ రెడ్డి స్వర్ణ యుగం లాగ తెలంగాణ నుపాలిస్తుండు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### దళారులను నమ్మొద్దు... ఎవరికి రూపాయి ఇవ్వద్దు.

### వేములవాడ నియోజకవర్గానికి అదనంగా 1750 ఇండ్లు ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

### త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి.

### వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

### వేములవాడ రూరల్ మండలంలో 333 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.





వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని దళారులు చెబితే మాటలు నమ్మి ఎవరికి రూపాయి ఇవ్వద్దని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ నియోజకవర్గం లోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం రోజున రెండో విడత కింద వేములవాడ రూరల్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు 333 మంది కి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని ఆయన వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గం లోని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అదనంగా ఇవ్వాలని కోరానని దీంతో ఆయన వెంటనే స్పందించి 1750 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం త్వరితగతిన ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 20వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన వివరించారు.

ప్రభుత్వం అందించే సహాయానికి ఎవరి పైరవీ అవసరం లేదు.

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటివి చేయవలసిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడుగుతే స్వయంగా ఫోన్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.

కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ మండలంలో333 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి మంగళవారం రోజున ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నాలుగు దశలో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. నాలుగు దశల్లో గ్రీన్ ఛానల్ ద్వారా ఆర్థిక సాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత రెండు లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అవుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఇంటి నిర్మాణాలకు ఇసుక ఉచితం.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని, నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా చార్జీలు లబ్ధిదారులు చెల్లించాలని కలెక్టర్ సూచించారు.

30 రోజుల లోగా నిర్మాణ పనులు లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజ్యం, ఎంపీడీవో, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులది చారిత్రాత్మక పాత్ర: మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్



ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:జలవిహార్ లో ఈ నెల 31న నిర్వహిస్తున్న టీజేఎఫ్ రజతోత్సవాల వాల్ పోస్టర్ ను అమవీరుల స్థూపం గన్ పార్క్ వద్ద మంగళవారం మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, టీయూడబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్ తో కలిసి ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని ఆయన అన్నారు. ఉద్యోగాలను కూడా లెక్క చేయకుండా సమైక్యాంధ్రలో తెలంగాణ జర్నలిస్టులు ఉద్యమించారని అన్నారు. 31న జలవిహార్ లో నిర్వహిస్తున్న టీజే ఎఫ్ రజతోత్సవాలను విజయవంతం చెయ్యాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. రమణ కుమార్, టీయూ డబ్ల్యూజె రాష్ట్ర కోశాధికారి యోగానంద్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాకేష్ రెడ్డి, సోమేశ్, టీ యూ డబ్ల్యూజె రాష్ట్ర నాయకులు యారా నవీన్ , రమణ, శివారెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్, రవికుమార్, భూపతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెమాన్ లో సీఎస్ఐ చర్చి 11వ వార్షికోత్సవ వేడుకలు

## రెవరెండ్ ఇమ్మానియేల్ బాబుకు సన్మానం

## – గురువులకు సన్మానం చేసిన సంఘ పెద్దలు

నందికొట్కూరు మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలోని దక్షిణ ఇండియా సంఘం చర్చి పదకొండవ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గార్గేయపురం సి ఎస్ ఐ ఫాస్ట్రేట్ చైర్మన్ కిరణ్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాపులను ద్వేషించకు.. పాపాలను ద్వేషించు .. అన్న ప్రేమ మూర్తి దైవ కుమారుడు ఏసుక్రీస్తు అంటూ ప్రసంగించారు .అనంతరం క్రైస్తవ సోదరులకు ప్రభోజనం అందజేశారు. సిఎస్ఐ సంఘ కమిటీ మెంబర్లు యాట ప్రభాకర్, సగినేల జైపాల్ వారి సతీమణులు ప్రమీలమ్మ ,నాగమ్మ, సంఘ ఉపదేశి యాకోబు , మహిళలు రవణమ్మ ,సురేఖ తదితరుల ఆధ్వర్యంలో సి ఎస్ ఐ చర్చి గురువు పదోన్నతి పై వెళ్లిన రెవరెండ్ ఇమ్మానియేల్ బాబు దంపతులకు పూలమాలవేసి దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు .

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com